


https://www.sreechakranews.com

# శ్రీచక్ర



సంపుటి 7 | సంచిక 235 | కర్నూలు | మంగళవారం, 9 జనవరి 2024

SREECHAKRA TELUGU DAILY


పేజీలు 10 | వెల రూ. 5.00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad




# కరోనాకు ముందు జాగ్రత్తే మందు

## హెచ్చరిస్తున్న వైద్యాధికారులు




న్యూఢిల్లీ, జనవరి8(శ్రీచక్ర) :

కరోనా విషయంలో శాస్త్రవేత్తల వివరాలు ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నాయి. జెఎన్-1పెద్దగా ప్రమాదకారి కాదని శాస్త్రవేత్తలు అంటున్నా అది విస్తరిస్తూనే ఉంది. ఈ క్రమంలో ఏది నిజమన్నది ఇప్పుడు ప్రజల్లో మరింత ఆందోళనకు గురి చేస్తోంది. కొత్త వేరియంట్ తీవ్రత పెరిగింది. దేశవ్యాప్తంగా కేసులు పెరుగుతున్నాయి. మరోవైపు కరోనా కేసులు కూడా గతంలో ఎప్పుడూ లేనంతగా పెరుగుతున్నాయి. వందల్లో కేసుల నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. ఈ వేరియంట్ కారణంగా లక్షణాలు స్వల్పంగా ఉన్నప్పటికీ వైరస్‌ను లైట్ తీసుకోవద్దని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొవిడ్ కొత్త వేరియంట్ ఒక్కో దేశంలో ఒక్కోలా ఉండొచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ గతంలోనే హెచ్చరించింది. వేరియంట్ బయటపడిననా మరణాల రేటు తక్కువగానే ఉంటుదని తెలిపారు. అయితే అన్నిచోట్ల ఇదే తరహాలో ఉంటుందని భావించలేమని వెల్లడించారు. గతంలో ఎన్నడూలేనంతగా సాంక్రమిక శక్తి కనిపిస్తోందని పేర్కొన్నారు.

2

## ఏపీలో 108, 104 సిబ్బంది సమ్మె నోటీసులు

అమరావతి, జనవరి 8(శ్రీచక్ర):




ఆంధ్రప్రదేశ్‌లో 108, 104 సిబ్బంది సమ్మె సైరన్ మోగించారు. జనవరి 22 లోపు తమ సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. లేదంటే 23 నుంచి సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ మేరకు సమ్మె నోటీసుల ప్రతులను ఆరోగ్యశ్రీ సీఈవో, వైద్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి అందజేశారు. మొత్తం 7వేల మంది ఉద్యోగులు 108, 104, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌లో పని చేస్తున్నట్లు నోటీసుల్లో పేర్కొన్నారు. ఈఎంటీ పోస్టుల భర్తీలో వెయిటేజీ కల్పిం చాలని కోరారు. ఈ నెల 22 వరకు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు..

## వందేభారత్‌కు సంక్రాంతి రద్దీ

- బోగీలు పెంచాలని దక్షిణమధ్య రైల్వే నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి8(శ్రీచక్ర) :

సంక్రాంతి పండుగ సందర్భంగా వందే భారత్ రైళ్లకు డిమాండ్ పెరగనుంది. సమయం దృష్ట్యా త్వరగా వెళ్లాలనుకునే ప్రయాణికులు వందేభారత్ రైళ్లలో ప్రయాణిస్తుంటారు. దీంతో పండుగకి వీటికి ఫుల్ డిమాండ్ పెరుగుతుంది. ఈ క్రమంలో రద్దీకి తగ్గట్టు సంక్రాంతికి వందేభారత్ కోచ్ లు పెంచుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. అంతేగాకుండా రద్దీ దృష్ట్యా పండుగకి దక్షిణమధ్య రైల్వేలో 115 స్పెషల్ ట్రైన్స్ నడుస్తాయని తెలిపింది. సికింద్రాబాద్ మెయిన్ జంక్షన్ లో పండుగ సందర్భంగా అడిషనల్ స్టాఫ్ తో సెక్యూరిటీని ఏర్పాటు చేయనున్నారు. సికింద్రాబాద్, హైదరాబాద్, లింగంపల్లి, కాచిగూడ, ప్రధాన రైల్వే స్టేషన్స్ నుంచి స్పెషల్ రైళ్లు నడవనున్నాయి. జనవరి 7 నుంచి 20 వరకు సౌత్ సెంట్రల్ పరిధిలో ఈ రైళ్లు నడుస్తాయి. ఇప్పటికే ట్రైన్లలో విపరీతమైన వెయిటింగ్ లిస్ట్ ఉంది. స్పెషల్ ట్రైన్స్ కాకుండా 470 రైళ్లు జనవరి మొత్తం నడవనున్నాయి. ఇవి దేశ వ్యాప్తంగా పలు ప్రాంతాలకు వెళ్తాయి. అయితే స్పెషల్ రైళ్లలో అదనపు చార్జీలు ఉంటాయి. ఏపీలోని విశాఖ, శ్రీకాకుళం, కాకినాడ, నర్సాపూర్,తిరుపతి వంటి ప్రధాన రూట్లలో ఫెస్టివల్ డిమాండ్ ను బట్టి ట్రైన్లను ఆపరేట్ చేయనున్నారు. ఎంటీఎస్ వెబ్ సైట్, యూటీస్ మొబైల్ యాప్ ద్వారా ట్రైన్స్ టికెట్స్ అందుబాటులో ఉండనున్నాయి.

## మున్సిపల్ కార్మికుల సమ్మె ఉధృతం

- కలెక్టరేట్ ఎదుట ఆందోళనతో ఉద్రిక్తం
- సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికుల ఆందోళన
- నేతలను ఎక్కడిక్కడే అరెస్ట్ చేసిన పోలీసులు



విజయవాడ, జనవరి8(శ్రీచక్ర) :

సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు చేపట్టిన కలెక్టరేట్ ఆందోళన విజయవాడలో ఉద్రిక్తతలకు దారి తీసింది. బందర్ రోడ్డులో మున్సిపల్ కార్మికుల డిమాండ్ల కోసం చేస్తున్న సమ్మె భాగంగా సోమవారం కలెక్టరేట్ ముట్టడికి యత్రించారు. ఈ క్రమంలో పోలీసులు వారిని అడ్డుకొని అరెస్టు చేయడంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. సిపిఎం నేత సిహెచ్.బాబురావుతో పాటు పలువురు కార్మిక నేతలను, మహిళలను పోలీసులు దౌర్జన్యంగా అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిని పోలీసులు వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. మున్సిపల్ యూనియన్ గౌరవాధ్యక్షుడు కాశీనాథ్ తదితర నాయకులు గవర్నర్ పేట పోలీస్ స్టేషన్ కు తరలించగా, కొందరిని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ చేసిన మరికొంతమంది కార్మికులను హనుమాన్‌పేట కళ్యాణ మండపంలో పెట్టారు. అయినా వారి ఆందోళన కొనసాగింది. వైసీపీ ప్రభుత్వ దౌర్జన్యాన్ని నేతలు తీవ్రంగా ఖండించారు. ఆందోళన ఆపేది లేదని, కొనసాగిస్తామని నేతలు హెచ్చరించారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల భూసేకరణ ప్రక్రియ వేగవంతం

- రెండు, మూడు రోజుల్లో బడ్జెట్ విడుదలకు చర్యలు
- త్వరితగతిన జర్నలిస్టులకు అనువైన ఇళ్లస్థలాలు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు
- ఇళ్ల స్థలాల భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేసేలా కలెక్టర్లకు ముఖ్యమంత్రి కార్యదర్శి రేవు ముత్యాలరాజు ఆదేశాలు జారీ
- సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి

2

## ప్రభుత్వం ఒక్కసారి మాత్రమే జీతాలు పెంచుతుంది

- బొత్స సత్యనారాయణ. విద్యా శాఖ మంత్రి

కడప సిటీ, జనవరి 8 (శ్రీచక్ర) :



ప్రభుత్వము ఒక్కసారి మాత్రమే జీతాలు పెంచుతుంది. రెండు మూడు సార్లు పెంచలేము. అన్న బొత్స సత్యనారా యణ మాటలకు, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ (ఆర్‌సిపి) ప్రసాద్ మాట్లాడుతూ, ఉద్యోగస్తులకు గో రితో కొంత జీతాలు, రోజువారి కూలీలకు పెరగని కూలి. నిత్యవసర సరుకులుపై శాంతాడంత, వివిధ రకాల వస్తు వులపై పన్నులను, రవాణా, విద్యుత్తు చార్జీలపై, పెట్రోల్ డీజిల్ గ్యాస్ పై, విద్యా వైద్యంపై, మంచినీళ్లు మొదలు కొని సచ్చిన పాడే వరకు, ఇలా అనేకమైన వాటిపై ప్రభు త్వం ధరలు పెంచవచ్చా? అని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ప్రసాద్ విమర్శించారు.

## కోడి పందాలకు రంగం సిద్ధం

- గుట్టుచప్పుడుకాకుండా ఏర్పాట్లు
- పలుచోట్ల పందాలకు లోపాయకారి ప్రచారం

భీమవరం, జనవరి8(శ్రీచక్ర) :

కోడిపందాలకు వ్యతిరేకంగా పోలీసుల ప్రచార కార్యక్రమాల నేపథ్యంలో కోడి పందేలు ఉంటాయా...ఉండవా..అనే సందేహాలు నెలకొన్నాయి. అధికారులు ఎన్నిచెప్పినా పందేలు ఆడితీరాల్సిందేనని పందెం రాయుళ్లు పంతం పట్టారు. ఉభయగోదావరి జిల్లాల్లో ఇప్పుడు పందాలపైనే అంతా ఆసక్తి చూపుతున్నారు. ఆంక్షలను కాదని ఎక్కడికక్కడ కొబ్బరి తోటల్లో రహస్య బరులు సిద్ధం చేస్తున్నారు. ఇటీవల కొన్నిచోట్ల పోలీసులు బరులపై దాడిచేసినా ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు వేగంగా చేస్తున్నారు.

2



email: sreechakratelugu@gmail.com
శ్రీచక్ర ఎడిటోరియల్

# పెడబొబ్బలతో నిజాలను దాచలేరు !

గత పదేళ్ల బిఆర్ఎస్ పాలన అంతా అస్తవ్యస్తంగా ఉందన్న విషయం మెల్లగా ప్రజలకు అర్థం అవుతోంది. గోబెల్స్ ప్రచారాలతో ఊదరగొట్టిన కెసిఆర్, ఆయన కుటుంబ సభ్యులు, వందిమాగధులు ఇప్పుడు గట్టిగా సమాధానం చెప్పలేక పోతున్నారు. అప్పుల గురించి అడిగితే ఎదురుదాడి చేస్తున్నారు. అస్తవ్యస్థ పాలన గురించి నిగ్గదీస్తే కాంగ్రెస్ హామీలంటూ గగ్గోలు పెడుతున్నారు. వీరికితోడు బిజెపి కూడా స్వరం పెంచింది. కాలేశ్వరంపై విచారణను సాగించడాన్ని స్వాగతించకుండా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. సిబిఐ విచారణ చేయించాలని అడ్డుపుట్టలు వేస్తున్నారు. విచారణ ఏదన్నద ఇముఖ్యం కాదు.. విచారణ సక్రమంగా జరగాలి. నిజంగానే కెసిఆర్ అవినీతిపై విచారణ చేయించాలన్న చిత్తశుద్ధి బిజెపికి ఉంటే రాష్ట్రప్రభుత్వానికి సహకరించాలి. హుందాతనం కాపాడుకోవాలి. కానీ బిఆర్ఎస్‌కు వంతపాడేలా అప్పుడే విమర్శలు చేయడం సహించరాని విషయం. అలాగే బిఆర్ఎస్ తన పెడబొబ్బలతో ప్రజలను నమ్మించలేరు. ఎందుకంటే ప్రజలు నమ్మలేదు కనకనే బిఆర్ఎస్‌ను ఓడించారు. ఈ క్రమంలో పార్లమెంట్ ఎన్నికల్లో పొడుస్తామని బిఆర్ఎస్ నేతలు ముందుకు వస్తున్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా లేనందుకు ప్రజలు బాధపడుతున్నారని ఆ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ చేసిన వ్యాఖ్యలు నవ్వుకునేలా ఉన్నాయి. పదేళ్లపాటు ప్రజలకు దూరంగా..ప్రజలు వద్దనుకున్న నాయకుడు ఇప్పుడు ప్రజల్లోకి వెళతారని పార్టీ నేత హరీష్ రావు ప్రకటించారు. నిజంగానే ప్రజల్లోకి వెళ్లగలిగితే మంచిదే. కానీ వెళ్లేముందు శ్వేతపత్రా లపై, అప్పులపై, ఆస్తులపై నిజాలు వెల్లడించేలా ముందుకు సాగాలి. ప్రజలను బురిడీ కొట్టించేందుకు కాకుండా వాస్తవాలు చెప్పగలగాలి. ఎందుకంటే ఇప్పటి వరకు బిఆర్ఎస్ నేతలు అబద్దాలతోనే తమ రాజకీయం గడిపారు. ప్రభుత్వం మారినా అబద్దాలతోనే ముందుకు సాగుతున్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయతో అక్రమాలకు తెరతీసి వేలకోట్లు దుర్వినియోగం చేశారు.అంతుకుమించి అన్నట్లుగా కాళేశ్వరం లో లొసుగులు బయటపడ్డాయి. అబద్దాలు చెప్పి ప్రజల ఓట్లను కొల్లగొట్టడం సాధ్యం కాదని గుర్తించాలి. రాబోయే పార్లమెంట్ ఎన్నికలపై బీఆర్ఎస్ దృష్టి సారించింది. తుంటి ఎముకకు ఆపరేషన్ చేయించుకున్న బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ గత కొద్ది రోజులుగా తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.ఫిబ్రవరి నుంచి కేసీఆర్ ప్రజల్లోకి వస్తారని హరీష్ రావు ప్రకటించారు. అంటే పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికే అని వేరుగా చెప్పాల్సి న పని లేదు. తెలంగాణ భవన్‌లోను పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారని, గులాబీ నేతలకు, కార్యకర్తలను కలుస్తారని ఆ పార్టీ ముఖ్య నేతలు ప్రకటిస్తున్నారు. ఇవన్నీ చూస్తుంటే పార్లమెంట్ ఎన్నికల ముందు క్యాడర్ లో ఉత్సాహాన్ని నింపడం, ప్రజల్లోకి వెళ్లి రాజకీయాలు చేసేందుకు సిద్దమవుతు న్నట్లు తెలుస్తోంది. ఓ ప్రాంతీయ పార్టీగా ఇలా చేయాల్సిందే. ప్రజల్లో ఉండాల్సిందు. ఓట్లు అడగాల్సిందే. కానీ గత పదేళ్లలో ఇది జరగలేదనే ప్రజలు దూరం పెట్టారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ- కాంగ్రెస్‌లకు దీటుగా ప్రచారం చేయడాన్ని ఎవరూ కాదనలేరు. అలాగే అప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం కూడా సిగ్గుచేటు. పదేళ్లలో ఎన్నో హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చలేక పోయిన బిఆర్ఎస్ అప్పులకుప్పను తయారు చేసింది. ఇలాంటి వారికి ఎదుటి పక్షాలను విమర్శించే అర్హత లేదు. చేసిన తప్పులను ఒప్పు కుంటే ప్రజలు కూడా ఆశీర్వదిస్తారు. ఇకపోతే పోయిన పరువును కాపాడుకునే ప్రయత్నాల్లో భాగంగానే పార్లమెంట్ ఎన్నికల్లో బలపడాలని బిఆర్ఎస్ చూస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎదురుదాడి చేస్తే ట్లు రాలుతాయని అనుకుంటున్నారు. బలమైన అభ్యర్థులను బరిలో దింపాలన్న యోచనలో గులాబీదళం ఉన్నట్లు తెలుస్తోంది. ఇందు కోసం గెలిచిన ఎమ్మెల్యేలు, ఓడిపోయిన వారిలో ముఖ్యులను బరిలోకి దింపే యోచనలో ఉన్నట్లు సమాచారం. అవసరం అయితే కేసీఆర్ సహా కేటీఆర్ కూడా పార్లమెంట్‌కు పోటీ చేసే అవకాశం లేకపోలేదని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఈ దిశగా కేసీఆర్ ఆలోచిస్తున్నట్లు ఆ పార్టీలో చర్చ సాగుతోంది. ప్రస్తుత ఓటమి నుంచి పార్టీ క్యాడర్‌ను బయట పడేయాలంటే కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని భావిస్తున్నారు. అందులో భాగంగా మల్కాజ్‌గిరి స్థానం నుండి కేటీఆర్, మెదక్ నుండి కేసీఆర్, కరీంనగర్ నుండి వినోద్ కుమార్, పోటీ చేస్తారని భావిస్తున్నారు. బిఆర్ఎస్ ముఖ్య నేతలు పార్లమెంట్ బరిలో దిగాలని, ఎక్కువ స్థానాలు గెలవడం ద్వారానే శాసనసభ ఎన్నికల్లో కోల్పోయిన ప్రాభవం పార్టీకి మళ్లీ దక్కుతుందని భావిస్తున్నారు. అయితే ఎన్నికల్లో పోటీకి ప్రాతిపదిక ఉండాలి. ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతారో చెప్పాలి. ఎందుకు పదేళ్లపాటు ప్రజలను డార్క్‌లో పెట్టారో చెప్పాలి. ఎందుకు నిరంకుశంగా వ్యవహరించారో చెప్పగలిగే ధైర్యం చేయాలి. ఎక్కువ సంఖ్యలో ఎంపీలు పార్టీ నుండి గెలిస్తే జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించవచ్చన్నవ్యూహంతో గులాబీదళం ఉన్నట్లు పార్టీ ముఖ్యనేతలు కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. బిజెపితో పొత్తుకు అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. బిజెపి కూడా బిఆర్ఎస్‌లాగానే విమర్శలు చేయడం సిగ్గుచేటు. బిఆర్ఎస్ అవినీతిపై గంభీరమైన ఉపన్యా సాలు ఇచ్చిన నేతలు ఏనాడూ విచారణకు ఆదేశించలేదు. కాళేశ్వరం కెసిఆర్‌కు ఎటిఎం అంటూ ప్రగల్భాలు పలికిన నేతలు విచారణ చేయించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత వారు విచారణకు ఆదేశిస్తే.. దానిని స్వాగతించకుండా సిబిఐ విచారణ చేయించలేదని కిషన్ రెడ్డి అనడం బిఆర్ఎస్‌ను వెనకేసుకుని రావడం తప్ప మరోటి కాదు. సిబిఐ విచారణల్లో ఎన్ని నిజాలు రాబట్టారో చేపట్టాలి. అవినీతిని విచారించడం ముఖ్యం. అందుకు కేంద్రం కూడా సహకరించాలి. అలాగే రాష్ట్ర అభివృద్ధి కోసం కిషన్ రెడ్డి కూడా తనవంతు సహకారం అందించి హుందాగా వ్యవహరించాలి. రాష్ట్ర అభివృద్ది విషయంలో రాజకీయాలు తగవు.

# కాళేశ్వరంపై బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు

- విచారణను అడ్డుకునే ప్రయత్నాలు
- సీబీఐ విచారణ డిమాండ్ వెనక కుట్ర
- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆరోపణ

**జగిత్యాల, జనవరి8(శ్రీచక్ర) :**

కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ జరక్కుండా బిఆర్ఎస్, బిజెపిలు ఒక్కట వుతున్నాయని, ఇందులోఅధికారుల పాత్ర కూడా ఉందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. అందుకే విచారణ జరక్కుండా సిబిఐ విచారణ జరగాలని బిజెపి సన్నాయి నొక్కులు నొక్కుతోందని అన్నారు. విచారణను బిజెపి కూడా జీర్ణించుకోలేక పోతోం దని అన్నారు. ఇఎన్‌సి ముందుగా మురళీధర్ రావును తక్షణమే బాధ్యతల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరంపై న్యాయ విచారణను అడ్డుకునేందుకు బీఆర్ఎస్, బీజేపీలు ఏకం అవుతు న్నాయని అన్నారు. సీబీఐ విచారణ కన్నా.. న్యాయ విచారణ గొప్పదని అన్నారు. అందుకే పారదర్శకంగా విచారణ జరిపేందుకే... జ్యూడిషియల్ ఎంక్వైరీ వేస్తున్నామని జీవన్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం,యాదాద్రి, మిషన్ భగీరథలో 50వేల కోట్లకు మించి అవినీతి జరిగిందని జీవన్ రెడ్డి ఆరోపించారు.

# భద్రాద్రి అభివృద్ధి ప్రస్తావన వెనక్కి

- ఆలయ విస్తరణ ప్రకటనలతోనే సరి
- మంత్రి తుమ్మలపైనే ఇప్పుడు ఆశలు

**భద్రాచలం, జనవరి8(శ్రీచక్ర) :**

దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాద్రి పుణ్యక్షేత్రం మాస్టర్ ప్లాన్‌కు ఆదిలోనే హంసపాదు ఎదురయ్యింది. యాదాద్రి రతహాలో దీనిని నిర్మిస్తామని ఆనాటి సిఎం కెసిఆర్ ప్రకటించారు. ఇందుకుగాను ఆనాటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, త్రిదండి రామనుజ చినజీయర్‌స్వామి పర్యవేక్షణలో భద్రాద్రి ఆలయాభివృద్ధి రూపశిల్పి ఆనంద్‌సాయి ఆధ్వర్యంలో మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేశారు. ఇప్పుడు సిఎం మారారు. పదేళ్లలో అభివృద్ధి గురించి పట్టించుకోలేదు. ఆనాడు మాట ఇచ్చిన తుమ్మల నాగేశ్వర రావు ఇప్పుడుమళ్లీ మంత్రి అయ్యారు. కనుక దీనిపై మంత్రి తుమమల ఎలాంటి నిర్ణయం తీసుకుంటారా అని ఎదురు చూస్తున్నారు. ఇది పూర్తిస్థాయిలో అమలైతే ప్రపంచస్థాయిలో ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా భద్రాచలం విరాజిల్లే అవకాశం ఉండేది. కానీ ఎందుకనో దీనికి అడుగు పడలేదు. అప్పట్లో కెసిఆర్ కూడా కేవలం యాదాద్రిపైనే దృష్టి కేంద్రీకరించారు. దీంతో భద్రాద్రితో పాటు, వేములవాడలకు మోక్షం మాత్రం దక్కలేదు. ఆగమ శాస్త్ర ప్రకారం శిల్పకళా నిపుణుల సూచనలతో పూర్తిగా రాతితోనే నిర్మిస్తారని ప్రచారం జరిగింది. యాదాద్రి తరహాలోనే ఇక్కడి శ్రీ రామచంద్రస్వామివారి దేవాలయన్ని గొప్పగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. డెబ్బయి ఎకరాల్లో అభివృద్ధి విస్తరణ పనులకు తెలంగాణ సర్కారు సంకల్పించింది. ఇందులో భాగంగా సొంపైన రెండు ప్రాకారాలు, విశాలమైన మాడ వీధులు, భక్తులకు సవతి సౌకర్యాలు, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించనున్నట్లు ప్రచారం చేశారు. 17వ శతాబ్దంలో రామదాసు ఈ ఆలయాన్ని నిర్మించిన తర్వాత ఆలయాన్ని ప్రస్తుతం 26వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఆలయాన్ని రెండు లక్షల చదరపు అడుగులకు విస్తరిస్తామని అన్నారు. రామదాసు నిర్మించిన ప్రధాన ఆలయం యథాతథంగా ఉంటుందని, ఆళ్వార్ల ఆలయాలను ఉత్తరం, దక్షిణం వైపు నిర్మిస్తారని ప్రకటన చేశారు. లక్ష్మీ అమ్మవారు, రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయాలను శోభాయమానంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. ప్రాంగణంలో ఉన్న పొగడ చెట్టును కలుపుతూ రామకోటి రాసేందుకు ప్రత్యేక వేదిక ఏర్పాటు చేస్తామన్నారు. స్వామి వారికి ప్రత్యేక వంటశాల,




యాగశాల నిర్మిస్తామని తెలిపారు. మాడ వీధుల్లో నిత్యం స్వామివారి సేవలు సాగేలా అభివృద్ధి జరుగుతుందన్నాన్నరు. తిరుపతిలో గతంలో ఉన్న వెయ్యి కాళ్ల మండపం మాదిరిగా నిత్య కల్యాణాలు నిర్వహించేందుకు ప్రత్యేక మండపాన్ని నిర్మిస్తారని ప్రకటించారు. దీనికి సంబంధించిన ప్లాన్ కూడా సిద్ధం అయ్యిందని పలు సందర్భాల్లో నాటి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రకటించారు. కానీ పదేళ్లయినా దీని అతీగతీ లేకుండా పోయింది. ఏమయ్యిందో కానీ ఎక్కడా ప్రస్తావన కూడా రావడం లేదు. దీంతో ఇప్పుడు మంత్రి తుమ్మల మళ్లీ దీనిపై ఏదైనా ప్రకటన చేస్తారా..అడుగు ముందుకు పడుతుందా అని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల భూసేకరణ ప్రక్రియ వేగవంతం

- రెండు, మూడు రోజుల్లో బడ్జెట్ విడుదలకు చర్యలు
- త్వరితగతిన జర్నలిస్టులకు అనువైన ఇళ్లస్థలాలు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు
- ఇళ్ల స్థలాల భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేసేలా కలెక్టర్లకు ముఖ్యమంత్రి కార్యదర్శి రేవు ముత్యాలరాజు ఆదేశాలు జారీ
- సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి

**అమరావతి, జనవరి 8(శ్రీచక్ర) :**



జర్నలిస్టుల ఇళ్ల స్థలాల భూసేకరణకు అవసరమైన బడ్జెట్ రెండు, మూడు రోజుల్లో విడుదల చేయనున్నట్లు సీసీఎల్ఏ అధికారులు వెల్లడించారని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం సీఎం క్యాంపు కార్యాలయంలో కలెక్టర్లతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో ఇళ్ల స్థలాలకు సంబంధించిన భూసేకరణ చేసేటప్పుడు జర్నలిస్టుల అభిప్రాయాలను తప్పనిసరిగా పరిగణలోకి తీసుకోవాలని సూచించినట్లు వివరించారు. జర్నలిస్టులకు అనువైన ఇళ్లస్థలాలను అందించేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు చేపడుతోందని తెలిపారు. జర్నలిస్టుల ఇళ్లస్థలాల భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్లకు ముఖ్యమంత్రి కార్యదర్శి%జ%రేవు ముత్యాలరాజు ఆదేశాలు జారీ చేసినట్లు కమిషనర్ పేర్కొన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియను కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డి వివరిస్తూ,రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులకు కేటాయించే ఇళ్లస్థలాల కోసం 23 నవంబర్, 2023న ప్రారంభమైన ఆన్ లైన్ పోర్టల్ ద్వారా రాష్ట్రంలో వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తూ అక్రిడిటేషన్ కార్డు కలిగిన అర్హులైన జర్నలిస్టులకు హౌసింగ్ స్కీమ్ క్రింద ఇంటి స్థలాలను అందించేందుకు ఇప్పటికే ప్రభుత్వం జీవో నంబర్ 535 జారీ చేసిందని గుర్తుచేశారు. ఈ క్రమంలో గడువు తేదీ 6 జనవరి, 2024 నాటికి జర్నలిస్టుల నుండి 10,017 దరఖాస్తులు అందాయని తెలిపారు. జీవోలోని నిబంధనల మేరకు అక్రిడిటేషన్ కార్డు పొందిన జర్నలిస్టుల వివరాలను, జర్నలిస్ట్ గా వారి వృత్తి అనుభవాన్ని సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు పరిశీలించిన అనంతరం ప్రాథమికంగా ధృవీకరించి 7,651 మంది అర్హులైన జర్నలిస్టుల జాబితాను తదుపరి వెరిఫికేషన్ కోసం 26 జిల్లాల కలెక్టర్లకు పంపించడం జరిగిందన్నారు. అసంపూర్తిగా ఉన్న 766 మంది జర్నలిస్టుల దరఖాస్తులను సరిదిద్దుకునేందుకు వారికి మరో అవకాశం కల్పించామని కమిషనర్ తెలిపారు. ఈ విషయమై ఇప్పటికే సంబంధిత జర్నలిస్టులకు సందేశాలు పంపడం జరిగిందని వెల్లడించారు. వివరాలు సరిచేసుకున్న అనంతరం సదరు జర్నలిస్టుల దరఖాస్తులను వెరిఫై చేసి కలెక్టర్లకు పంపిస్తామని పేర్కొన్నారు. గడువు తేదీ ముగుస్తున్న నేపథ్యంలో జనవరి 5 ,6 తేదీల్లోనే దాదాపు 1,626 మంది జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోగా,1600 మంది జర్నలిస్టుల దరఖాస్తులు మాత్రమే ప్రాథమిక ధృవీకరణ కోసం పెండింగ్ లో ఉన్నాయని, వాటి వెరిఫికేషన్ ప్రక్రియను రేపటిలోగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ సంతృప్తస్థాయిలో ఇళ్ల స్థలం కేటాయించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# కరోనాకు ముందు జాగ్రత్తే మందు

- హెచ్చరిస్తున్న వైద్యాధికారులు

**న్యూఢిల్లీ, జనవరి8(శ్రీచక్ర) :**

కరోనా విషయంలో శాస్త్రవేత్తల వివరాలు ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నాయి. జెఎన్-1పెద్దగా ప్రమాదకారి కాదని శాస్త్రవేత్తలు అంటున్నా అది విస్తరిస్తూనే ఉంది. ఈ క్రమంలో ఏది నిజమన్నది ఇప్పుడు ప్రజల్లో మరింత ఆందోళనకు గురి చేస్తోంది. కొత్త వేరియంట్ తీవ్రత పెరిగింది. దేశవ్యాప్తంగా కేసులు పెరుగుతున్నాయి. మరోవైపు కరోనా కేసులు కూడా గతంలో ఎప్పుడూ లేనంతగా పెరుగుతున్నాయి. వందల్లో కేసుల నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. ఈ వేరియంట్ కారణంగా లక్షణాలు స్వల్పంగా ఉన్నప్పటికీ వైరస్‌ను లైట్ తీసుకోవద్దని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొవిడ్ కొత్త వేరియంట్ ఒక్కో దేశంలో ఒక్కోలా ఉండొచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ గతంలోనే హెచ్చరించింది. వేరియంట్ బయటపడినా మరణాల రేటు తక్కువగానే ఉంటుదని తెలిపారు. అయితే అన్నిచోట్ల ఇదే తరహాలో ఉంటుందని భావించలేమని వెల్లడించారు. గతంలో ఎన్నడూలేనంతగా సాంక్రమిక శక్తి కనిపిస్తోందని పేర్కొన్నారు. కేరళలో కేసులు గణనీయంగా పెరుగుతున్నాయని.. హాస్పిటల్స్‌లో చేరే పరిస్థితులు కూడా ఎక్కువగానే ఉన్నట్టు ఆయన పేర్కొంటున్నారు. పాత వేరియంట్లు తీవ్రమైన న్యూమోనియాకు దారితీసి ఊపిరితిత్తుల పనితీరుపై ప్రభావం చూపగా.. కొత్త వేయింట్ జెఎన్ -1 శ్వాస వ్యవస్థ పైభాగంలో ప్రభావం చూపుతున్నట్లు అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయని చెప్పారు. వ్యాక్సిన్ తీసుకున్నా.. నిబంధనలు పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. వాస్తవానికి కరోనా బారిన పడినప్పటికీ తీవ్ర అనారోగ్యానికి గురికాకుండా రక్షణ కల్పించేందుకే వ్యాక్సిన్‌లను రూపొందించారని అన్నారు. వ్యాక్సిన్ తీసుకున్నవారు కూడా కరోనా బారినపడటానికి గల కారణాలను వివరించారు. వ్యాక్సిన్ తీసుకున్నాం గనుక కరోనా సోకే అవకాశం లేదనే అపోహతో చాలా మంది కరోనా నిబంధనలు పాటించడం లేదు. కరోనా బారిన పడినప్పటికీ స్వల్ప లక్షణాలే ఉండటంతో వ్యాక్సిన్‌లు తమ పనిని సమర్థవంతంగా నిర్వహిస్తు న్నాయని గుర్తించారు. బూస్టర్ డోసు తీసుకున్నవారికి ఇంకా మెరుగైన రక్షణ లభిస్తుందని వివరించారు. ముఖ్యంగా నగరాల్లో కొవిడ్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని.. వస్తున్న కేసుల్లో అత్యధికం ఇవేనని.. కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. అలాగని భయాందోళనలకు గురికావాల్సిన పని లేదని.. ప్రజలంతా అప్రమత్తంగా, సన్నద్ధంగా ఉండాలని సూచించింది. ముప్పును సమర్థంగా ఎదుర్కోగలమని ధీమా వ్యక్తం చేసింది. కరోనా మహమ్మారి వ్యాపించినప్పటి నుంచి తక్కువ కేసులు నమోదు కావడం ఇదే మొదటిసారి. మొత్తంగా ఇప్పుడు జెఎన్-1పై రకరకాల వాదనలు వస్తున్న తరుణంలో కేసుల సంఖ్య పెరుగుతోంది. అలాగే కరోనా కేసులు కూడా పెరుగుతున్నాయి. పండగల వేళ ప్రజలు మరింత అప్రమ త్తంగా ఉండకపోతే మరణాల సంఖ్య కూడా పెరిగే ప్రమాదం లేకపోలేదు. అజాగ్రత్తలే కొంప ముంచుతాయి.

# కోడి పందాలకు రంగం సిద్ధం

- గుట్టుచప్పుడుకాకుండా ఏర్పాట్లు
- పలుచోట్ల పందాలకు లోపాయకారి ప్రచారం

**భీమవరం, జనవరి8(శ్రీచక్ర) :**

కోడిపందాలకు వ్యతిరేకంగా పోలీసుల ప్రచార కార్యక్రమాల నేపథ్యంలో కోడి పందేలు ఉంటాయా...ఉండవా..అనే సందేహాలు నెలకొన్నాయి. అధికారులు ఎన్నిచెప్పినా పందేలు ఆడితీరాల్సిందేనని పందెం రాయుళ్లు పంతం పట్టారు. ఉభయగోదావరి జిల్లాల్లో ఇప్పుడు పందాలపైనే అంతా ఆసక్తి చూపుతున్నారు. ఆంక్షలను కాదని ఎక్కడికక్కడ కొబ్బరి తోటల్లో రహస్య బరులు సిద్ధం చేస్తున్నారు. ఇటీవల కొన్నిచోట్ల పోలీసులు బరులపై దాడిచేసినా ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు వేగంగా చేస్తున్నారు. మరోపక్క ఎన్ని ఆంక్షలున్నా పందేలు జరగాల్సిందేని అధికార వైసీపీ నేతలు పట్టుదలగా ఉన్నారు. పోలీసుల ఆదేశాలతో పందేలు జరగకపోతే అధికార పార్టీ పరువుపోతుందని ఇప్పటికే అనేకచోట్ల ఎమ్మెల్యేలపై ఒత్తిడి తెస్తున్నారు. కీలకమైన పందేలు జరగకపోతే నియోజకవర్గంలో తలెత్తుకోలేమని, ప్రతిపక్ష పార్టీలు హేళన చేస్తాయని ఎమ్మెల్యేల వద్ద మొర పెడుతున్నారు. దీంతో క్యాడర్ అభిప్రాయాలకు అనుగుణంగా వ్యవహరించకపోతే తమ పరపతి పోతుందనే భయం ఎమ్మెల్యేలను వెన్నాడుతోంది. ఈ నేపథ్యంలో పండగ మూడు రోజులు పందేలు ఆడుకోవడానికి ఇబ్బంది రాదని, అంతా తాము.. ఒకరకంగా చెప్పాలంటే సంక్రాంతి సందడి అందరికంటే ముందే మొదలయ్యేది తూర్పులోనే. అదీ కోనసీమలో అయితే ఇక చెప్పక్కర్లేదు. అయితే ఈసారి పండక్కి కోడిపందేలకు అనుమతి లేదని జిల్లా అధికారులు ప్రకటించారు. కోడిపందేలపై నిషేధం ఉందని, ఇవి జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని హెచ్చరిస్తున్నారు. మండల స్థాయిలో రెవెన్యూ, పోలీసు, ఇతర అధికారులతో కూడిన బృందాలు నిఘా పెట్టి ఫోటోలు కూడా తీయించాలని సూచించారు. బ్యానర్లు, ఫ్లెక్సీలు, దండోరాలు వేయించాలన్నారు. అటు ఎక్కడికక్కడ పందేలకు బదులు సంప్రదాయ క్రీడలు ప్రోత్సహించాలంటూ సూచిస్తున్నారు. వాస్తవానికి గతేడాది సైతం జిల్లాలో కోడి పందేలకు అసలే మాత్రం అనుమతి లేదని పోలీసులు ముందునుంచీ విస్తృత ప్రచారం చేశారు. తీరా పండగ దగ్గరపడ్డాక మంత్రులు, ఎమ్మెల్యేల ఒత్తిడితో చూసీచూడనట్టు వదిలేశారు. ఇందుకోసం కోనసీమలో డివిజన్ స్థాయి నుంచి స్టేషన్ వరకు లక్షల్లో మామూళ్లు చేతులు మారాయి. ఎవరు ఎన్ని చెప్పినా కిందిస్థాయిలో అధికార పార్టీ నేతలను కాదని వారికి వ్యతిరేకంగా వెళ్లడానికి తహశీల్దార్లు, ఎస్‌ఐలు సాహసించలేని పరిస్థితి. పండగ మూడు రోజులు కావలసింది తీసుకుని చూసీచూడనట్టు వ్యవహరించడం షరామామూలుగా వస్తోంది. అయితే ఈసారి కూడా నిషేధాజ్ఞలు అంటూ ఎంత ప్రచారం చేసినా ఇబ్బందులు ఉండవనే ధీమా నేతలు, పందేరాయుళ్లలో నెలకొంది. అటు స్థానిక ఎమ్మెల్యేలు అంతా చూసుకుంటారనే ధీమాతో ఇప్పటికే పలువురు నేతల అనుచరులు తమ వారికి భరోసా ఇస్తున్నారు. దీంతో యథావిధిగా పందేలు జరుగుతాయనే ధీమాతో అనేకచోట్ల బరులు ముస్తాబవుతున్నాయి.

# అర్జీల పట్ల వెంటనే స్పందించాలి

● జేసీ జి.గణేష్ కుమార్



**కడప, జనవరి 8 (శ్రీచక్ర) :**

స్పందన కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీలకు వెంటనే స్పందించి... అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు.. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జేసీ గణేష్ కుమార్ గణేష్ కుమార్ తోపాటు.. డ్వామా పీడి యదుభూషన్ రెడ్డి, ఐసీడీఎస్ పీడి శ్రీలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యుష హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ... ఫిర్యాదులకు అధికారులు.. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సేవ చేయం దేవుడిచ్చిన వరం



**కడప, జనవరి 8 (శ్రీచక్ర) :**

అనాధలకు అభాగ్యులకు సేవ చేయడం దేవుడిచ్చిన వరమని ఎన్ఎస్ఎస్ వాలంటరీ, జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వర్ సేవా సమితివ్యవస్థాపకులు అశోక్ తెలిపారు. సంస్థలో చేసే సేవ కార్యక్రమాల గురించీ ఇంకా సేవా ఏలా చేయాలనే ఉద్దేశంతో సంస్థ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సంధ్భంగా ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ మరియూ సంస్థ వ్యవస్థాపకుడైన అశోక్ మాట్లాడుతూ గత 11 నెలలుగా చేస్తున సేవ కార్యక్రమాల గురించి, ఆ కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించిన వారందరికీ కృతజ్ఞాలు చెపుతూ, దేశంలోనీ సమస్యలకు స్పదింది కష్టం ఉన్న వాడికి తన వంతు తను సహాయం చేయడమే నిజమైన దేశభక్తి అని ,యువత విలాసాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా సమాజ సేవ చేసేందుకు ముందుకు రావాలని అన్నారు. సేవనే ముక్తికి మార్గం అని కొనియాడారు. అనాధలకు,అభాగ్యులకు, నిరాశ్రయులకు, నిరుపేదలకు ప్రాజెక్ట్ ఆలంబన,సరస్వతి, వస్త్ర, హైజీన్ ఏళ్ల ఇంకా వివిధ ప్రోజెక్ట్ పేరుతో అండగ నిలబడబోతునమని సంస్థ సభ్యులు అయేషా, సిరి చెందిన కొనియాడారు. ఈ కార్యక్రమం లో సంస్థ సభ్యులు మరియూ ఎన్. ఎస్. ఎస్ వాలంటీర్స్ సోలమన్, ముని, చరణ్,మాధవి, జేపీ, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ ని మరింతగా బలోపేతం చేసిన ఘనత సీఎం జగన్ దే

● ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి




**ప్రొద్దుటూరు, జనవరి 8 (శ్రీచక్ర) :**

ఆరోగ్యశ్రీ కార్డును మరింత ప్రయోజనకరంగా మార్చిన ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డిదే అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిధిలోని దొరసానిపల్లె గ్రామంలో ఆర్ బి కే వద్ద ఏర్పాటు చేసిన కొత్త ఫీచర్లతో ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రామాపురం, దొరసానిపల్లె, తిమ్మయ్య కాలనీ పరిధిలో దాదాపు 2300 ఇళ్లు వుండగా, వారిలో దాదాపు 80% మంది ప్రజలకు నూతన ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరయ్యాయని తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆయన ముఖ్యమంత్రి అయిన సమయంలో పేదవారు 2లక్షల రూపాయలు చేతిలో లేక కుటుంబ సభ్యులను, ఆప్తులను కోల్పోయారని, ఆ స్థితి నుండి కాపాడేందుకే 1055 రకాల జబ్బులకు ?5లక్షల పరిమితితో రాష్ట్ర వ్యాప్తంగా కార్పోరేట్ హాస్పిటల్స్ లో వినియోగించేలా అందజేశారని వివరించారు. కానీ వైఎస్ఆర్ మరణం తర్వాత పాలకులు ఈ ఆరోగ్యశ్రీ కార్డుల మెరుగుదలకు ఏ మాత్రం కృషి చేయలేదని విమర్శించారు. 2014లో ముఖ్యమంత్రి గా వున్న చంద్రబాబు నాయుడు కూడా దాదాపు 1509 జబ్బులకు మాత్రమే 5లక్షల రూపాయలతో కొనసాగించారని వివరించారు. కానీ ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వ హయాంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి మాత్రం 3555 జబ్బులకు క్యాన్సర్ తో సహా, రాష్ట్రంతో పాటు హైదరాబాద్, చెన్నై, బెంగళూరు నగరాల్లో కూడా వినియోగించుకునే అవకాశంతో పాటూ సంవత్సరానికి ?25 లక్షలకు మొత్తాన్ని పెంచారని, వైద్యం తర్వాత జీవనానికి కూడా తగినంత మొత్తం ఇస్తున్నారని తెలిపారు. కావున ఇన్ని రకాల ప్రయోజనాలు వున్న ఈ ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ జేష్ఠాది శారద, సర్పంచ్ ఆరవ ఈశ్వరమ్మ, మునివర, ఉప సర్పంచ్ లక్ష్మినారాయణ రెడ్డి, ఎంపిటీసి మేరి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్ర.. లక్ష్యాన్ని అధిగమించాలి

● అధికారులను ఆదేశించిన జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్

**కడప, జనవరి 8 (శ్రీచక్ర) :**




క్షేత్ర స్థాయిలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ప్రభుత్వ లక్ష్యం మేరకు.. ప్రణాళిక ప్రకారం పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని జేసీ గణేష్ కుమార్ సంబందిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని బోర్డ్ మీటింగ్ హాలు నుండి.. అడుదాం ఆంధ్రా క్రీడల నిర్వహణ, హౌసింగ్, గడప గడపకు మన ప్రభుత్వం, గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో ప్రోగ్రెస్, ఎపి మీసేవ సర్వీసెస్, ఆధార్ సీడింగ్ తదితర అంశాలపై... కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, డిఆర్వో గంగాధర్ గౌడ్ లతో కలిసి మండల అధికారులతో జేసీ గణేష్ కుమార్ విసి ద్వారా సమీక్ష చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల పట్ల ఆసక్తితో పాటు మానసిక నైపుణ్యాన్ని పెంచేందుకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని అన్ని వయస్సుల వారి కోసం నిర్వహించడం జరుగుతోందని.. ఈ కార్యక్రమం మరింత పకడ్బందీగా నిర్వహించేందుకు విధులు కేటాయించిన సంబందిత అధికారులు బాధ్యతగా అన్ని దశలను సంపూర్తి చేయాలన్నారు. ఇప్పటివరకు నిర్వహించిన క్రీడల రిపోర్టుల వివరాలను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయడంలో నిర్దేశించిన లక్ష్యం పూర్తి చేయలేని అధికారులపై జేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రణాళిక ప్రకారం క్రీడల ఎప్పటికప్పుడు రిపోర్టు చేయాలన్నారు. క్రీడా ప్రాంగణాల్లో అన్ని రకాల వసతులను కల్పిస్తూ.. క్రీడలను వీక్షించేందుకు స్థానికులను ప్రోత్సహించాలన్నారు. అలాగే అన్ని రకాల క్రీడల్లో క్రీడాకారులు పాల్గొనేలా ప్రోత్సహించాల న్నారు. జిల్లాలోని అన్ని సచివాలయాల పరిధిలో ఈ కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించడంతో పాటు, మౌలిక వసతులకు సంబంధించి ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని మండల ప్రత్యేకధికారులను అదేశించారు. రానున్న సాధారణ ఎన్నికల నిర్వహణ కోసం విధులు కేటాయించిన అధికారులు అన్ని ఏర్పాట్లను సంసిద్ధం చేయాలన్నారు. ముఖ్యంగా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద రాంప్ లను ఏర్పాటు చేయాలన్నారు. సరిపడా లైట్లు, ఫ్యాన్లు, మంచినీరు, టాయిలెట్లతో పాటు.. కిటికీలు, తలుపులు వంటి సాధారణ భద్రతా ఏర్పాట్లను సిద్ధం చేయాలన్నారు. అంతేకాకుండా.. ఏపీ సర్వీసెస్, ఆధార్ ఎన్రోల్మెంట్స్, సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్ పెండెన్సీ, నాడు-నేడు పాఠశాలల అభివృద్ధి, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల పరిశీలన, గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో ప్రోగ్రెస్, జగనన్నకు చెబుదాం ఈకేవైసి పెండింగ్, విద్య, సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఈకేవైసి పెండెన్సీపై.. జేసీ మండల వారీగా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ సుధాకర్ రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష, హౌసింగ్, డీఆర్డీఏ, డ్వామా, ఐసీడీఎస్ పిడీలు కృష్ణయ్య, ఆనంద్ నాయక్, యదుభూషన్ రెడ్డి, శ్రీలక్ష్మి, సీపీవో వెంకట్ రావు, స్టెప్ సీఈఓ సాయి గ్రేసి, డీసీవో సుభాషిణి, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, ఆరోగ్యశ్రీ జిల్లా కో.ఆర్డినేటర్ డా. బాలాంజనేయులు, పశు సంవర్ధక శాఖ జెడి డా. శారదమ్మ, ఆయా మండలాల నుండి ఎంపిడివోలు, మండల ప్రత్యేకధికారులు, డిఎల్డిఓలు, మునిసిపల్ కమిషనర్లు, తదితర అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులు 14 రోజులుగా సమ్మె చేస్తున్న పట్టిచ్చుకోని ప్రభుత్వాని సాగనంపాలి



● సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి, మనోహర్

**కడప సిటీ, జనవరి 8 (శ్రీచక్ర) :**

మున్సిపల్ కార్మికులు 14 రోజులుగా సమ్మె చేస్తున్న పట్టించుకోలేదు కాబట్టి ఆందోళన నిర్వహిస్తున్నారు. అని ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు, ఎర్రగుంట్ల, బద్వేల్, కడప కార్పొరేషన్ నుంచి వందలాది మంది కార్మికులు కలెక్టరేట్ వద్ద చేరుకొని. తమనిరసనను తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ వద్ద జరుగు ఆందోళనలో భాగంగా కడప జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు 34000 ఇచ్చిన తక్కువే.అని చెప్పి ఇప్పుడు మినిమం 26,000 కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. మంత్రివర్గం చర్చలకు పిలిపించి కాలయాపన చేస్తూ ప్రజల ను, కార్మికులను తీవ్ర ఇబ్బందులు గురిచేస్తుందని ఆరోపించారు. ప్రైవేటు వర్కర్స్ ను పెట్టి వేల కోట్ల రూపాయలు ప్రజల డబ్బును దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. మినిమం మున్సిపాలిటీలలో పనిచేసే శానిటేషన్, ఇంజనీరింగ్, ఆఫీస్ స్టాఫ్, హార్టికల్చెరు, లైటింగ్, డ్రైవర్స్,వాటర్, లోడర్స్, కరోనా వర్కర్లు, డైలీ వేజ్ , క్లాప్ డ్రైవర్స్, మేస్త్రి, పిట్టర్, మ లేరియా, ఎల్ ఆర్ పి లు , కంప్యూటర్స్, బిల్ కలెక్టర్స్ తదితర రంగా కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్మికులందరూ చాలీచాలని వేతనాలతో పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో పనిచేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లనే సమ్మె చేయక తప్పలేదని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. మినిమం 26000 వేతనం ఇచ్చి తక్షణమే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. 62 సంవత్సరాలు దాటిన వర్కర్స్ కు ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఐదు లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్, 5000 పెన్షన్ ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. జీతం పెంచి కార్మికుల సమస్యలు పట్టించుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గోపి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, జమ్మలమడుగు దాసు,శేఖర్,నాగన్న, శివ, ప్రొద్దుటూరు సాల్మన్,చంటి, రాఘవ,గురమ్మ, నీతు, శాంతి ,బద్వేల్ శివ శ్యామ్,నాగేంద్ర హరి, కడప రవి ,శ్రీరామ్ , కిరణ్, ప్రకాష్,రమేషు, ఆనంద్, దస్త గిరమ్మ, నాగరాజు, ధరణి,తదితరులు పాల్గొన్నారు .సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి ఓబులేసు, మద్దతు తెలియజేశారు.

# సంస్కృతికి ప్రతిబింబం రంగవళ్ళులు



● డా.గునిశెట్టి శ్రీనివాసులు, ఏకలవ్య ఫౌండేషన్ సలహాదారు

**కడప, జనవరి 8 (శ్రీచక్ర) :**

సంస్కృతికి ప్రతిబింబాలు రంగవల్లులని ఏకలవ్య ఫౌండేషన్ సలహాదారు గునిశెట్టి శ్రీనివాసులు తెలిపారు. సోమవారము స్థానిక తారకరామ నగర్ లో ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం సంక్రాంతి సందర్భంగా నిర్వహించే రంగవళ్ళి ముగ్గుల పోటీలను బాలికలకు మహిళలకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ సలహా దారులు డా.గునిశెట్టి శ్రీనివాసులు మరియు విద్యాకమిటీ సభ్యుడు బాలాజీ న్యాయ నిర్ణేతలుగా పాల్గొని విజేతలకు విలువైన బహుమతులను,అలాగే పోటీలో పాల్గొన్న వారికి ప్రోత్సాహక కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. ఏకలవ్య ఫౌండేషన్ కార్యక్రమాలలో ఈ రంగవళ్ళి ప్రతి ఏటా నిర్వహిస్తున్నామని,మహిళలు ఉత్సాహంగా పపాల్గొంటున్నారని అన్నారు. మహిళా సాధికారాతలో భాగంగా మహిళలలోని సృజనాత్మకతతో కూడిన నైపుణ్యాలను వెలికితీస్తూ స్త్రీ శక్తిని ఒక అద్భుతమైన శక్తిగా సమాజానికి చూపడమే సంస్థ లక్ష్యం" అన్నారు. ఈ కార్యక్రమం లో విద్యా కమిటీ సభ్యులు బాలాజీ,ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్స్, జయదేవ్,నరేష్, సుబ్బయ్య, ఇన్విత, ట్యూటర్ అఖిల ,విద్యార్థులు మరియు 100 మంది స్థానికులు పాల్గొన్నారు. స్థానిక తారకరామ నగర్లో ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం సంక్రాంతి సందర్భంగా నిర్వహించే రంగవళ్ళి ముగ్గుల పోటీలను బాలికలకు మహిళలకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ సలహా దారులు డా.గునిశెట్టి శ్రీనివాసులు మరియు విద్యాకమిటీ సభ్యుడు బాలాజీ న్యాయ నిర్ణేతలుగా పాల్గొని విజేతలకు విలువైన బహుమతులను,అలాగే పోటీలో పాల్గొన్న వారికి ప్రోత్సాహక కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. ఏకలవ్య ఫౌండేషన్ కార్యక్రమాలలో ఈ రంగవళ్ళి ప్రతి ఏటా నిర్వహిస్తున్నామని,మహిళలు ఉత్సాహంగా పపాల్గొంటున్నారని అన్నారు. మహిళా సాధికారాతలో భాగంగా మహిళలలోని సృజనాత్మకతతో కూడిన నైపుణ్యాలను వెలికితీస్తూ స్త్రీ శక్తిని ఒక అద్భుతమైన శక్తిగా సమాజానికి చూపడమే సంస్థ లక్ష్యం" అన్నారు. ఈ కార్యక్రమం లో విద్యా కమిటీ సభ్యులు బాలాజీ,ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్స్, జయదేవ్,నరేష్ , సుబ్బయ్య, ఇన్విత, ట్యూటర్ అఖిల ,విద్యార్థులు మరియు 100 మంది స్థానికులు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్ కేసు

● మాజీ ఎమ్మెల్యే దిల్‌బాగ్ సింగ్ అరెస్ట్

**చండీఘడ్, జనవరి8(శ్రీచక్ర) :**

హర్యానా మాజీ ఎమ్మెల్యే దిల్‌బాగ్ సింగ్‌తో పాటు అతని సన్నిహితుడు కుల్వందర్ సింగ్‌ను ఈడీ అరెస్టు చేసింది. అక్రమ మైనింగ్‌తో లింకున్న మనీ ల్యాండరింగ్ కేసులో ఆ ఇద్దర్నీ అదుపులోకి తీసుకున్నారు. ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ పార్టీలో దిల్‌బాగ్ సింగ్ గతంలో యమునా నగర్ అసెంబ్లీ సీటు నుంచి ప్రాతినిధ్యం వహించారు. గత అయిదు రోజుల నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేకు సంబంధించిన పరిసరాలపై ఈడీ సోదాలు చేసింది. అయితే పీఎంఎల్ఏ చట్టం కింద దిల్‌బాగ్, కుల్వందర్ సింగ్‌లను అరెస్టు చేశారు. ఆ ఇద్దర్నీ స్థానిక కోర్టు ముందు హాజరుపరిచారు. ఆ ఇద్దరి నుంచి అయిదు అక్రమ రైఫిళ్లు, 300 బు÷-లలెట్లు, కాట్రిడ్జ్‌లు, 100 మద్యం సీసాలు, 5 కోట్ల నగదును ఈడీ సీజ్ చేసింది. గతంలో యమునా నగర్‌లో జరిగిన అక్రమ మైనింగ్ కేసులో హర్యానా పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ విచారణ చేపట్టింది.

# అమిగోస్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం






**కనిగిరి, జనవరి 8 (శ్రీచక్ర) :**

అమిగోస్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సేసే సేవలు అభినందనియమని మండల విద్యాధికారి సంజీవ్ అన్నారు. సోమవారం కనిగిరి గవర్నమెంట్ హై స్కూల్ అమిగొష్ ఫౌండేషన్ ద్వారా 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులుకు స్టడీ మెటీరియల్స్ అంది జేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విద్యాదికారి సంజీవ్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా విద్యాదికారి సంజీవ్ మాట్లాడుతూ అమిగోస్ ఫౌండేషన్ (గవర్నమెంట్ హైస్కూల్ పూర్వ విద్యార్థులు) చేపట్టిన సేవా కార్యక్రమాలను అభినందనీయమని కొనియాడారు. గవర్నమెంట్ హై స్కూల్ ఉపాధ్యాయ సిబంది మాట్లాడుతూ అమిగోస్ ఫౌండేషన్ ద్వారా గత సంవత్సరం కూడా 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందించారాని తెలియచేసారు. యువకులు సమాజ సేవ చేయడానికి ముందుకు రావడం శుభపరిణామం అని తెలిపారు. అమిగోష్ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు అందరం కలసి ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం ఆనందదాయకం అని తెలిపారు. గవర్నమెంట్ హై స్కూల్ లో చదివే 10వ తరగతి విద్యార్థుల ఉతిర్ణత శాతం పెంచడం ఈ కార్యక్రమం ముఖ్య ఉదేశం అని తెలిపారు మరియు పేద విద్యార్థులకు అండగా ఉంటామని తెలిపారు. భవిష్యత్ లో ఇటువంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమిగొష్ ఫౌండేషన్ సభ్యులు ఎన్ నారాయణ,నారాయణగుప్తా తిరుపతిరెడ్డి జేమ్స్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత దంత వైద్య శిబిరం



**సిఎస్‌పురం, జనవరి 8 (శ్రీచక్ర) :**

సీఎస్ పురం కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో జాతీయ సేవాపథకం లో భాగంగా ఐదొవ రోజు సోమవారం కోవిలంపాడు గ్రామ సచివాలయం లో ఉచిత దంత వైద్య శిభిరం ఏర్పాటు చేసారు. ఈ దంత వైద్య శిభిరాన్ని కళాశాల డీన్ డాక్టర్ నున్నా త్రిమూర్తులు, సర్పంచ్ షేక్ బుజ్జి, ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి మనోజ్ కుమార్ గారు గ్రామంలోని ప్రజలకు దంత సంరక్షణ కోసం అవగాహన కలిపించి సుమారు 100 మందికి ఉచితంగా వైద్యం, మందులు, పంపిణి చేసారు. ఈ కార్యక్రమాన్ని ఎన్.ఎస్. ఎస్ ఇంచార్జి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్. ఎస్ జనార్దన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ నున్నా త్రిమూర్తులు, సర్పంచ్ షేక్ బుజ్జి, అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సెలవుల్లో పాఠశాలలు నిర్వహించకుండా చర్యలు చేపట్టాలి



**కనిగిరి, జనవరి 8 (శ్రీచక్ర) :**

సంక్రాంతి సెలవుల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు నిర్వహించకుండా చర్యలు చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు సోమవారం విద్యాశాఖాధికారి నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఈ నెల 9నుంచి 18వ తేదీ దాకా పాఠశాలలకు సంక్రాంతి సెలవులు మంజూరు చేసిందన్నారు. కనిగిరి పట్టణంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు విద్యార్థిని విద్యార్థులకు తరగతులు నిర్వహించకుండా చూపాలని కోరారు. పదవ తరగతి చదివే విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించకుండా పాఠశాలల యాజమాన్యాలకు గట్టి ఆదేశాలు ఇవ్వాలని కోరారు. విద్య హక్కు చట్టం ప్రకారం విద్యార్థుల హక్కులను కాపాడాలని, విద్యార్థులకు స్వేచ్ఛను ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కనిగిరి మండల కన్వీనర్ సయ్యద్ ఇఫ్రాజ్, అఖిల్, దిలీప్, రంగ, గురు స్వామి, సాయి పాల్గొన్నారు.

## డిప్యూటీ తహసీల్దార్‌ను కోరిన వెంకట పద్మావతి

**జలదంకి, జనవరి8 (శ్రీచక్ర) :**



జలదంకి మండలం జమ్మలపాలెం గ్రామ కాపురస్తురాలైన చీకుర్తి బుజ్జమ్మ వద్ద నుండి కొంగాల పద్దయ్య అనువారు 2003 రిజిస్టర్ డాక్యుమెంట్ 780/2003 ప్రకారము కొనుగోలు చేసి ఆ భూమిలో వరి పైరు వేసి సాగు చేసుకుని రెవిన్యూ రికార్డు నందు అడంగల్ మరియు మ్యాన్యువల్ వన్ బి, మరియు ఈసీ నమోదు కాబడి ఉన్నది. కొంగాల పద్దయ్య మరణానంతరం వారి భార్య కొంగాల వెంకమ్మ మరియు కుమారులు,కుమార్తెలు వద్ద నుండి 2013 న డాక్యుమెంట్ నెంబర్ 1524 / 2013 ప్రకారం సర్వే నెంబర్ 1114 /3 ఒకటి 36 సెంట్లు భూమిని పూనూరు వెంకట పద్మావతి అని నేను కొనుగోలు చేసి, ప్రభుత్వం వారికి పన్నులు చెల్లిస్తూ సదరు భూమిలో ఇప్పటివరకు వరి పైరు వేసి వ్యవసాయం చేసుకొని జీవిస్తున్నాను. అయితే మద్దూరు పాడు గ్రామస్తులైన చీకుర్తి వెంకటరావు అనువారు నేను సాగు చేయుచున్న భూమి వద్దకు వచ్చి ఈ భూమిని గతంలో నాకు గోగుల రవనయాను వారు వీలునామా రాసిచ్చారని ఆ భూమి నాది అని ఆ భూమిని స్వాధీనపరచమని నన్ను బెదిరించుచు నేను ఒక మహిళ అని కూడా చూడకుండా బోండాలను తీసుకొచ్చి చంపుతామని బెదిరించుచు గొడవలు చేస్తున్నారన్నారు ఆ సమయంలో నేను కోర్టును ఆశ్రయించానని అప్పటినుండి కోర్టులో విచారణ జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ విషయమై కోర్టు నందు ఉత్తర్వులు వెలువడే వరకు సదర భూమిని నా స్వాధీనం నుండి తొలగించవద్దని రెవిన్యూ రికార్డు వెబ్లాండ్ నుండి వన్ బి మరియు అడంగల్ ఖాతా నెంబర్ 1990గా నమోదు చేసి పట్టాదారు మరియు అనుభవదారుల కాలంలో నా పేరు నమోదు వాటిని తొలగించవద్దని రెవిన్యూ వారిని ఆమె కోరారు. కోర్టు వారు ఉత్తర్వులు ప్రకారం నడుచుకుంటానని తెలుపుతూ ఈ విషయం కోర్టు పరిధిలో ఉన్నందున నన్ను బెదిరించి బలవంతంగా చట్ట వ్యతిరేకంగా సదర భూమిని నా స్వాధీన భావము నుండి మార్పులు చేయవద్దని కోనూరు వెంకట పద్మావతి విన్నవించుకున్నారు.

## జగనన్నకు చెబుతానులో హౌసింగ్ అధికారులపై ఫిర్యాదు చేసిన లబ్ధిదారులు

- ఫిర్యాదు.ఐడి నెంబర్. ఎన్ ఎల్ ఆర్.20240101085822

**ఫిర్యాదు చేసిన అధికారులు**



**సంగం, జనవరి 8 (శ్రీచక్ర) :**

సంఘం మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో జగనన్న పక్క గృహాలకు సంబంధించి లక్షలాది రూపాయలు మెటీరియల్ గోల్మాల్ అయిందని లబ్ధిదారులు గత ఆరు నెలలుగా అధికారుల చుట్టూ తిరిగిన ప్రయోజనం లేదని ఆవేదన చెందుతూ చివరగా జగనన్నకు చెబుతాం 19 0 2. లో స్థానిక లబ్ధిదారులు ఫిర్యాదు చేయడం జరిగింది. ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రి కార్యాలయం నుండి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ హౌసింగ్ శాఖ అధికారికి ఫిర్యాదు పంపించడం జరిగిందని త్వరలో మీ సమస్య పరిష్కరిస్తామని చెప్పినట్లు లబ్ధిదారులు తెలిపారు. మండలంలో హౌసింగ్ శాఖ పరంగా డిసెంబర్ రెండవ తేదీన స్పందన కార్యక్రమంలో జగనన్న కాలనీలకు సంబంధించి మెటీరియల్ పై విచారణ చేయాలని. జిల్లా కలెక్టర్ కు జిల్లా ప్రాజెక్ట్ హౌసింగ్ శాఖ అధికారికి. ఫిర్యాదు చేయడం జరిగింది అని లబ్ధిదారులు తెలిపారు. ఈ ఫిర్యాదుకు సంబంధించి సమస్యను పరిష్కరించకుండానే పరిష్కరించామని హౌసింగ్ శాఖ పిడి అధికారి ఎండాచిస్మెంట్ కాపీని పెట్టడం జరిగిందని లబ్ధిదారులు తెలిపారు. అయితే ఇక్కడ ఎండౌస్మెంట్ కాపీ ఫ్రోజరీ సంతకాలు పెట్టి పరిష్కరించామని అధికారులు తప్పుకోవడం జరిగింది అని లబ్ధిదారులు తెలిపారు. ఈ విషయం జరిగిన వెంటనే ప్రాజెక్ట్ అధికారి ఫోర్జరీ సంతకం తమకు సంబంధం లేదన్నట్లుగా వ్యవహరించారు. సంఘము నుండి ఇంజనీరింగ్ అసిస్టెంట్ వారు ఎండాచిస్మెంట్ కాపీని పంపించరారది ఆయన తప్పుకోవడం జరిగింది. సమస్యకు సంబంధించి జిల్లా కలెక్టర్ గారు స్పందించి విచారణ జరపాలని లబ్ధిదారులు కోరుతున్నారు. సంతకాలుకు సంబంధించి ఫోర్జరీ సంతకంలో ఎవరు చేశారని విచారణ జరిపి విచారణ జరిగిన అనంతరం బబాధితులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు. న్యాయం చేయాల్సిన జిల్లా హౌసింగ్ అధికారులే తప్పుడు సమాచారం ఇస్తూ హవా సాగించడం ఎంతవరకు న్యాయమని లబ్ధిదారులు అంటున్నారు. కలెక్టర్ డిసెంబర్ నెలలో విచారణ చేసిన సమయంలో 5000. సిమెంట్ బస్తాలకు సంబంధించి సిఆర్ఓలు లేదని హౌసింగ్ డిఈ వెల్లడించారు.

## డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మండల అధికారులు



**సంగం, జనవరి 8 (శ్రీచక్ర) :**

సంగం గ్రామంలోభారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సంఘం తాసిల్దార్ నాగరాజు, ఎంపీపీ కె. రఘునాథ్ రెడ్డి, ఎంపీడీవో, ఎంఈఓ. తాసిల్దార్ నాగరాజు మాట్లాడుతూ విజయవాడ నడిబొడ్డున 404 కోట్లతో నిర్మించిన 125 అడుగుల డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఈనెల 19న సీఎం జగన్ ఆవిష్కరిస్తారని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్రమంతా పండగ వాతావరణంలో అంబేద్కర్‌కు ఘన నివాళు లర్పించేలా జన్ బాగీదారి కార్యక్రమం చేస్తున్నామని తెలిపారు. ఎంపీపీ రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశం మెచ్చిన మహనీయుడు రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అంబేద్కర్ అందరివాడు ఆయన విగ్రహాన్ని విజయవాడలో పెడుతున్న మన ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్న, అంబేద్కర్ ఆశయాలతోనే ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు న్యాయం చేస్తున్నారన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పులమాలలు వేసి నివాళులర్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## అవ్వ తాతలకు ఎక్కువ పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్

- మేకపాటి రాజగోపాల్ రెడ్డి





**జలదంకి, జనవరి 8(శ్రీచక్ర) :**

దేశంలోనే అత్యధికంగా వృద్ధులు వికలాంగులు వితంతువులకు అత్యంత పెన్షన్ అందజేస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, ముఖ్యమంత్రి జగనన్నకే ఇది సాధ్యమని ఉదయగిరి వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం జలదంకి లోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో 3000 రూపాయల పెన్షన్ల పంపిణీ కార్యక్రమంజరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగామేకపాటి రాజగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగావైెస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి అవ్వ తాతలు పాలాభిషేకం చేశారు. మేకపాటి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో వృద్ధులు వితంతువులు పడుతున్న కష్టాలను చూసి చెల్లించి పోయారని, వారు ఆనందంగా ఉండాలని ఉద్దేశంతోనే పెన్షన్లను 3 వేలకు పెంచారని అన్నారు. కరోనా కష్టకాలంలో కూడా రాష్ట్ర పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్న ప్రతి అవ్వ తాతకు వాలంటీర్ల ద్వారా వారి ఇళ్ల వద్దకే పెన్షన్లను పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్ అన్నదే అన్నారు. ఎన్నికల హామీలు 99% నెరవేర్చారని. మరల ముఖ్యమంత్రిగా జగనన్నను ఆశీర్వదించాలని అవ్వ తాతలకు విజ్ఞప్తి చేశారు. ఉదయగిరి ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీగా ఏమి రెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాలవల్లి మాలకొండ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి అంటేనే మేకపాటి కుటుంబం అని మేకపాటి కుటుంబంతోనే ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. 200 కోట్ల విలువైన భూమిని ఉదయగిరిలో మేకపాటి కుటుంబం ప్రభుత్వానికి ఇచ్చిందన్నారు. అలాంటి కుటుంబానికి అందరూఅండగా నిలుద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సింగయ్య, తాసిల్దార్ బీవీ రమణ రావు, జిల్లా ప్రచార కార్యదర్శి ఇస్కా మదన్ మోహన్ రెడ్డి, జిల్లా రైతు విభాగ అధ్యక్షులు రావి ప్రసాద్ నాయుడు, సొసైటీ చైర్మన్ కేతిరెడ్డి రవీంద్ర రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి దామెర్ల దేవదాసు, జడ్పిటిసి శివ లీలమ్మ, జలదంకి మండల రైతు విభాగ అధ్యక్షులు గండు కృష్ణారెడ్డి, వైసిపి నేత లు వల్లం రెడ్డి నర్సారెడ్డి, సూరే వెంకట శేషారెడ్డి, బ్రాహ్మణ కాక ఇండ్ల సుధాకర్, వేములపాడు సర్పంచ్ బోడి మల్ల కృష్ణారెడ్డి, దేవరపల్లి మధు రెడ్డి, తిప్పారెడ్డి ఇందిరమ్మ,కోర్సు పాటి రామిరెడ్డి, వార్డ్ సభ్యులు రామాల రమేష్ రెడ్డి,వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది,మండల ప్రజలు,వాలంటీర్లు, అవ్వ తాతలు,తదితరులు పాల్గొన్నారు.

# మూడు వేల పెన్షన్‌తో అవ్వా తాతల కళ్ళల్లో ఆనందం



దెందులూరు, జనవరి 8 (శ్రీచక్ర) :

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీల లో భాగంగా వృద్ధులకు మూడు వేల రూపాయల పెన్షన్ అందించడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారని దెందులూరు సోషల్ మీడియా కోఆర్డినేటర్ చట్టుమాల బాలకృష్ణ అన్నారు. మండలంలోని కొమరేపల్లి గ్రామంలో వృద్ధులకు వాలంటీర్ల ద్వారా మూడు వేల రూపాయల పెన్షన్ అందించి అవ్వా తాతలకు అండగా నిలిచిన ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ,మండల పార్టీ అధ్యక్షుడు కామరెడ్డి నాని ఆధ్వర్యంలో ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుంద స్పష్టం చేశారు.

# పేదల పెన్నిధి జగన్.. ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్

- విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేత
- వృద్ధులకు,వితంతువులకు 3000 పెన్షన్ పంపిణీ





చింతూరు, జనవరి 8 (శ్రీచక్ర) :

రాష్ట్రంలోని పేదలకు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా సంతోషంగా జీవించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సంక్షేమ పథకాల ప్రదాతగా నిలిచి పేదల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్(అనంతబాబు) ప్రశంసించారు.సోమవారం చింతూరులో పలు సంక్షేమ పథకాల కార్యక్రమాలలో ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్,ఎమ్మెల్యే నాగులపల్లి.ధనలక్ష్మి పాల్గొనడం జరిగింది.చింతూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 8,9, 10వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్,ఎమ్మెల్యే ధనలక్ష్మి ట్యాబ్ లను,పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా అనంతబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చి విద్యార్థుల దశ,దిశ మార్చేశారని కొనియాడారు.ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి వారి బంగారు భవిష్యత్తుకు జగన్మోహన్ రెడ్డి బాటలు వేశారని అన్నారు. అనంతరం చింతూరు పాత హాస్పిటల్ ఆవరణలో వైయస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అనంతబాబు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం వృద్ధులకు,వితంతువులకు 3000 రూపాయలు పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు.అలాగే మహిళా సంఘాలకు రుణమాఫీ సైతం చేయడం జరుగుతుందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి మాట ఇస్తే మడమ తిప్పరు అనేది మరోసారి రుజువైందని అన్నారు.రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం సంక్షేమ,అభివృద్ధి పథకాలు అందిస్తుంటే ఓర్వలేని ప్రతిపక్షాలు కుళ్ళు, కుతంత్రాలు పన్ని ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని ఎద్దేవ చేశారు. రానున్న ఎన్నికల్లో అన్ని పార్టీలు కలిసి ఏకమై వచ్చిన జగన్మోహన్ రెడ్డి విజయాన్ని ఎవరు ఆపలేరని అన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు వై.రామలింగారెడ్డి, ఎంపీపీ అమల,జడ్పిటిసి చిచ్చడి.మురళి,వైస్ ఎంపీపీ సుధాకర్(చిన్ని),కోట్ల.కృష్ణ,కో ఆప్షన్ సభ్యుడు అక్బర్ అలీ, ఎండి.జిక్రియా, వైయస్సార్ సిపి సర్పంచులు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర ఫుట్ బాల్ టోర్నమెంటును విజయవంతం చేయండి

చింతూరు, జనవరి8(శ్రీచక్ర) :

మండల కేంద్రం చింతూరులో ఈనెల 11,12 తేదీలలో నిర్వహించే అంతర్ రాష్ట్ర ఫుట్ బాల్ టోర్నమెంట్ ను క్రీడాకారులు విజయవంతం చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు పూనెం.కిరణ్ కుమార్ కోరారు. చింతూరులోని సంతపాక గ్రౌండ్ నందు నిర్వహించే ఈ టోర్నమెంట్ లో క్రీడాకారులు పాల్గొని ఫుట్ బాల్ క్రీడను ప్రోత్సహించాలని కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు.

# 10న వాటర్ ఫిల్టర్ నేషన్ ప్లాంట్ ప్రారంభం

- 14న తాడేరు నూతన వంతెన ప్రారంభం
- పట్టణంలో ఇప్పటికే 100 కోట్లతో అభివృద్ధి పనులు చేసాం
- మరిన్ని అభివృద్ధి పనులకు త్వరలోనే టెండర్ ప్రక్రియ
- రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరం, జనవరి 8 (శ్రీచక్ర) :

భీమవరం పట్టణంలో గత నాలుగున్నర ఏళ్లుగా 100 కోట్ల నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేశామని, త్వరలో మరిన్ని అభివృద్ధి పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియ కూడా జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మున్సిపల్, ఆర్ అండ్ బి అధికారులతో సమీక్ష జరిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన వాటర్ ఫిల్టర్ నేషన్ ప్లాంట్ ను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు పట్టణానికి కోటి లీటర్ల నీటిని సరఫరా చేస్తున్న నేపథ్యంలో, ఈ ప్లాంట్ ప్రారంభం అనంతరం ఈ త్రాగునీటి సామర్థ్యం కోటి లీటర్ల నుండి రెండు కోట్ల 70 లక్షల లీటర్ల వరకు పెరుగుతుందన్నారు. పట్టణమంతా కూడా ఒకే సమయంలో మంచినీటిని సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అంతేకాకుండా అమృత పథకంలో రెండో ఫేజ్ లో 48 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, 2053 వరకు పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని పట్టణంలో అవసరమైన చోట ఓ హెచ్ఆర్ లను, పైపులైన్లను వేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే నాలుగవ వార్డులో, 39 వ వార్డులో, 31 వ వార్డులో నిర్మాణం పూర్తి చేసుకున్న మంచినీటి రిజర్వాయర్లను త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందన్నారు. తాము చేసిన అభివృద్ధి ప్రజలకు కనిపిస్తుందన్నారు. అదేవిధంగా తాడేరు నూతన వంతెనను ఈనెల 14వ తేదీన ప్రారంభిస్తామని అన్నారు. నేను 2019లో రెండోసారి ఎమ్మెల్యేగా అధికారంలోకి వచ్చిన తర్వాత అటుగా వెళు తున్న సమయంలో ఈ వంతెనను పరిశీలించి శిథిలావస్థకు చేరుకుందని గుర్తించి నూతన వంతెన పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. రెండు సంవత్సరాలపాటు కరోనా కారణంగా రాష్ట్ర ఖజానా లోటు బాగా పెరిగినప్పటికీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రం ఎక్కడా కూడా వెనుకడుగు వేయకుండా 2019 ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమాన్ని, అభివృద్ధిని చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల,ఎంఇ త్రినాధరావు, ఆర్ అండ్ బి డిఇ రామరాజు, మున్సిపల్ డీఈ శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# వీరవారం మండలంలో కోడి పందాలు నిర్వహిస్తే తీవ్ర చర్యలు తీసుకుంటాం

- సమాచారం అందించే వారికి తగిన బహుమానం
- ఎస్ఐ పేరూరి రమేష్




వీరవాసరం, జనవరి 8 (శ్రీచక్ర) :

సంక్రాంతి సందర్భముగా వీరవాసరం మండల ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి. ప్రజలు అందరు సంక్రాంతి పండుగను ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు ఇవ్వకుండ ఆహ్లాదకర మైన వాతావణం లొ జరుపు కోవాలని వీరవాసరం ఎస్ఐ కోరారు. సోమవారం వీరవాసరం లో విలేకరులతో మాట్లాడుతూ సంక్రాంతి సందర్భముగా కోడిపందాలు, పేకాట మరియు గుండాట ఆడుట మరియు నిర్వహించుట మరియు పాల్గొనుట చట్టరీత్యా నేరం. కావున అట్లు చేసిన యెడల వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొనబడునని హెచ్చరించారు. మండలంలోని రైతులు గాని మరే ఇతర భూ యజమానులు గాని వారి యొక్క స్థలములలో కోడిపందాలు గాని, గుండాట, పేకాట, రికార్డింగ్ డాన్స్, అశ్లీల నృత్యాలు మరే ఇతర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించుటకు అనుమతించరాదు. పైన తెలిపినటువంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించినా లేదా అనుమతించినా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కోడి కత్తులు కట్టేవారిపైనా, పందాలు నిర్వహించే వారిపైన మరియు గుండాట నిర్వాహకుల పైన చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అటువంటి వారిని ఇప్పటికే సత్ప్రవర్తన కోసం వీరవాసరం ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వద్ద బైండోవర్ చేయించడం జరిగిందన్నారు.కోడి కత్తుల తయారీదారులను గుర్తించి, వాటిని స్వాధీనం చేసుకోవడం జరుగుతుంది. బైండోవర్ చేయబడిన వారు ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి నట్లయితే వారిపై చట్టప్రకారం తదుపరి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మీ ప్రాంతంలో లేదా గ్రామములో కోడిపందాలు, గుండాట, పేకాట, స్థలాలు/పొలాలు, కత్తులు కట్టేవాళ్ళు, పందెపు కొల్ల పెంపకందారులు గురించి సమాచారాన్ని అందించి ఈ క్రమంలో పోలీసు వారికి సహకరించవలని విద్యుత్ చేశారు. పోలీసు మరియు రెవెన్యూ శాఖ అధికారులతో మండల స్థాయి సంయుక్త తనిఖీ బృందాల ఏర్పాటు చేయడం జరిగినది. పోలీస్ స్టేషన్ స్థాయిలో ప్రతీ గ్రామానికి ఎడాప్ట్ కానిస్టేబుల్ వారి పరిధిలో కోడిపందాలు, జూదం, ఇతర అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక నిఘా ఉంచి, వాటి స్థానంలో ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు, రంగవల్లులు, ముగ్గులపోటీలు, కబడ్డీ ఇతర ఆటలపోటీలు నిర్వహించు కొనుటకు విస్తృత అవగాహనా కార్యక్రమాలు తగు సూచనలు జారీ చేయడం జరిగిందన్నారు. అనుమానిత ప్రాంతాలు/గ్రామాలను గుర్తించి, ప్రత్యేక బృందాలను నియమించి పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. గ్రామాల్లో/పట్టణాలలో ఎలాంటి కోడిపందాలు, గుండాట, జూదం, రికార్డింగ్ డాన్సులు, అశ్లీల నృత్యాలు మరే ఇతర కార్యకలాపాలు నిర్వహించవద్దని గ్రామాల్లో ఆటో-మైక్ ప్రకటన ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, కోడిపందాల విషయంలో గౌరవ హైకోర్టు మార్గదర్శకాలను అనుసరించాలని అధికారులందరికీ సూచించడం జరిగినది. సాంప్రదాయ ఆచారాలను అనుసరించి శాంతియుత వాతావరణంలో వారి కుటుంబ సభ్యులతో పండుగ జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని, దీని వలన ప్రజలకు మెరుగైన సేవలను అందించగలుగుతామని ఎస్సై తెలిపారు.

# జిల్లా పోలీసు స్పందనకు 16 ఫిర్యాదులు





భీమవరం, జనవరి 8 (శ్రీచక్ర) :

పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం సబడివిజనల్ పోలీసు అధికార కార్యాలయములో జిల్లా ఎస్పీ యు. రవి ప్రకాష్, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) వి . భీమారావు ఇరువురు స్పందన కార్యక్రమమును నిర్వహించారు. ఈ స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి 11 ఫిర్యాదిదారులు వచ్చి పిర్యాదు చేశారు. ఎక్కవగా వరకట్నం వేదింపులు, సరిహద్దుల విషయములో గొడవలు, సివిల్ వివాదలపై పిర్యాదులు వచ్చినట్లు పోలీసులు తెలిపారు.సత్వరమే ఫిర్యాదులన్నిటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, ఫిర్యాదుదారుల యొక్క సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# చంద్రబాబు 30 కోట్లు ఇస్తే నేను కట్టుకుంటున్న ఇంటిని రాసిస్తా





- నేను భూ ఆక్రమణలకు పాల్పడితే ఆర్ఎస్ నెంబర్లతో సహా చంద్రబాబు బయట పెట్టాలి
- ఎవరైనా బాగుంటే భీమవరం జనసేన, టిడిపి నాయకులు ఓర్వలేరు
- రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం, జనవరి 8 (శ్రీచక్ర) :

చంద్రబాబు 30 కోట్లు ఇస్తే చాలు నా ఇంటిని రాసిస్తానని రాష్ట్ర ప్రభుత్వ విప్, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సవాల్ విసిరారు. భీమవరం పట్టణంలో 80 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను సోమవారం ఆయన ప్రారంభించారు. ముందుగా టూ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కనుండి జువ్వలపాలెం రోడ్డు వరకు 23 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును, అనంతరం 37వ వార్డులో టౌన్ రైల్వే స్టేషన్ వద్ద చెక్కా వారి వీధిలో 32 లక్షల 60 వేల నిధులతో నిర్మించిన సిసి రోడ్డును, సి సి డ్రైన్ ను, 17 లక్షల 50 వేల నిధులతో గోవర్ధన్ టాకీస్ రోడ్డులో రాఘవేంద్ర కాంప్లెక్స్ నుంచి రైల్వే స్టేషన్ రోడ్డు వరకు నిర్మించిన ఆర్ సి సి స్లాబ్ కల్వర్టు, సీసీ రోడ్డు, సిసి డ్రైన్ ను ఆయన ప్రారంభించి మీడియాతో మాట్లాడారు. ఆచంటలో జరిగిన టిడిపి సభలో చంద్రబాబు తనపై చేసిన ఆరోపణలను నిరూపించాలని సవాల్ చేశారు. తనకు సొంతిల్లు లేదని, నా తమ్ముడు ఇంట్లో ఉంటున్నానని, సొంతంగా స్థలం కొనుగోలు చేసుకోవడానికి డబ్బులు లేక తాతలు ఇచ్చిన స్థలంలోనే నిబంధనల ప్రకారం ప్రభుత్వ అనుమతితోనే తాను బ్యాంకు లోన్ తీసుకుని ఇంటిని నిర్మించుకుంటున్నానని వెల్లడించారు. నేను భూ ఆక్రమణలు చేసినట్లు చంద్రబాబు ఆర్ఎస్ నెంబర్లతో సహా నిరూపించాలన్నారు. నా పేరు చెప్పి టిడిపి పార్టీ వాళ్లు ఆక్రమించుకున్నారేమో ఒకసారి చంద్రబాబు తెలుసుకోవాలని అన్నారు ఎవరైనా సంతోషంగా ఉన్నా, ప్రజా అభిమానం పొందినా భీమవరం కు చెందిన జనసేన, టిడిపి నాయకులు ఓర్వలేరని, ఈర్ష్య తో ఉంటారని విమర్శించారు. చంద్రబాబు ఎన్ని అబద్ధాలు మాట్లాడినా ప్రజలు నమ్మరని, తానేమిటో నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, మున్సిపల్ ఎంఇ త్రినాధరావు, పట్టణ అధ్యక్షులు తోట భోగయ్య, కోడె యుగంధర్, చెన్ను చంటి, చంద్రికా మూర్తి, మానేపల్లి నాగన్న బాబు, మండలి నరేంద్ర, నల్లం రఘు, కోడూరి రమణ, ఉప్పులూరి సుధాకర్, కటారి ఏడుకొండలు, రంజిత్ కుమార్, ఏవిఆర్ సభాపతి, గంటా సుందర కుమార్, పాలపర్తి జోన, జంగం మాణిక్యాలరావు, గాదంశెట్టి సుబ్రహ్మణ్యం, మాదిరెడ్డి శ్రీనివాస్, షేక్ ఖాన్, పెన్నడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ ప్రదాత జగన్





- **ఎమ్మెల్యే ధనలక్ష్మి**
- **చింతూరుకు 170 కోట్లు**

**చింతూరు, జనవరి 8 (శ్రీచక్ర) :**

అభివృద్ధి,సంక్షేమం వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వ లక్ష్యమని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి.ధనలక్ష్మి అన్నారు.సోమవారం చింతూరులో పలు సంక్షేమ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ధనలక్ష్మి,ఎమ్మెల్సీ అనంతబాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ విద్యారంగంలో విప్లమాత్మక మార్పులు తీసుకుని వచ్చి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను రూపొందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు.పేద విద్యార్థులు చదువు కోసం ఆర్థికంగా ఎటువంటి ఇబ్బంది పడకుండా చూసి వారికి నాణ్యమైన విద్య అందించి వారిని ఉన్నత శిఖరాలు అధిరోహించేలా చేసిన ముఖ్యమంత్రి ఒక జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు.చింతూరు మండలానికి అభివృద్ధి,సంక్షేమం పేరున 170 కోట్లు ప్రభుత్వం వెచ్చిస్తున్నట్లు తెలిపారు.చింతూరు మండలంలో 26 గ్రామాలకు శబరినది నుండి తాగునీరు అందించేందుకు 14కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు అలాగే మరో 66 గ్రామాలకు త్రాగునీరు అవసరాల కోసం 6కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు ఎమ్మెల్యే ధనలక్ష్మి తెలిపారు.అలాగే జేజేఎం ద్వారా 36 గ్రామాలకు ఇంటింటికి కుళాయి కోసం 5కోట్ల రూపాయలు ఖర్చు చేసి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు.నాడు నేడు ద్వారా 56 స్కూలకు 16కోట్లతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. 10కోట్లతో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు,హెల్త్ సెంటర్ ల నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు.25కోట్ల రూపాయలతో ఏకలవ్య మోడల్ స్కూల్ నూతన భవనం నిర్మించామని, చింతూరు ఏరియా ఆసుపత్రి నందు డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 40కోట్ల రూపాయలతో చింతూరులో కరెంట్ సబ్ స్టేషన్ నిర్మించినట్లు తెలిపారు.అలాగే గ్రామాలలో తారు రోడ్డు నిర్మాణాల కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి హామీని వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం నెరవేర్చిందని ఆమె అన్నారు.అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిన ప్రతి ఒక్క లబ్ధిదారుడు రానున్న ఎన్నికల్లో వైయస్సార్ సీపీకే ఓటు వెయ్యాలని ఎమ్మెల్యే ధనలక్ష్మి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి మండల అధ్యక్షుడు వై.రామలింగారెడ్డి, ఎంపీపీ అమల,జడ్పిటిసి చిచ్చడి.మురళి,వైస్ ఎంపీపీ సుధాకర్ (చిన్ని),కో ఆప్షన్ సభ్యుడు అక్బర్ అలీ,ఎండి.జిక్రియ వైయస్సార్ సిపి సర్పంచులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వమే మద్యం దుకాణాలను నిర్వహించడం సిగ్గుచేటు

- **రాష్ట్రంలో సంపూర్ణ మద్యపానం నిషేధం అమలు చేయాలి**
- **ఎ.పి.మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు నెక్కంటి జగదాంబ, జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి**

**భీమవరం, జనవరి 8 (శ్రీచక్ర) :**



రాష్ట్రంలో సంపూర్ణ మద్య పానం నిషేధం అమలు చేసి మహిళల బతుకుల్లో వెలుగు నింపాలని ఎ.పి.మహిళా సమాఖ్య పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షు రాలు నెక్కంటి జగదాంబ, జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్ప కుమారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా సమాఖ్య రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా మహి ళలు కలక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహించి జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తామని, మద్యాన్ని ఐదు నక్షత్రాల హెూటల్స్ కే పరిమితం చేస్తామని గత ఎన్నికల సందర్భంగా జగన్ హామీ ఇచ్చి మాట తప్పాడని మహిళల బతుకుల్లో నిప్పులు పోశాడని విమర్శించారు. సాక్షాత్తు ప్రభుత్వమే మద్యం దుకాణాలను నిర్వహించడం సిగ్గుచేటని, సొంతంగా మద్యం బ్రాండ్లు పెట్టి, నాసిరకం మద్యాన్ని సరఫరా చేసి ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారని వారు దుయ్యబట్టారు. ప్రభుత్వం ఇప్పటికయినా కళ్లు తెరిచి ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో రాబోయే రోజుల్లో మరిన్ని ఉద్యమాలు చేసి పాలకుల మెడలు వంచుతామన్నారు. కార్యక్రమంలో పలు మండలాల నుంచి విచ్చేసిన మహిళా సమాఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల పోరాటానికి అపూర్వ మద్దతు







- **ప్రభుత్వ సంగతి తేల్చాల్సిందే. అండగా మేముంటాం**
- **ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు**

**భీమవరం, జనవరి 8 (శ్రీచక్ర) :**

గత 28 రోజులుగా జరుగుతున్న అంగన్వాడీల సమ్మెకు అపూర్వ మద్దతు లభించింది. భీమవరంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజా సంఘాలు రాజకీయ పార్టీల సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు జే ఎన్ వి గోపాలం అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి హాజరైన టిడిపి నాయకులు, మాజీ మంత్రి పీతల సుజాత, మెంటే పార్థసారథి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం దుర్మార్గ వైఖరికి ఇదొక నిదర్శనమని అన్నారు. చట్టం ఉంది కదా అని అడ్డదిడ్డంగా ఉపయోగించడం సరైనది కాదని వారు అభిప్రాయపడ్డారు. అంగన్వాడీలను భయపెట్టడానికే ఈ చట్టం తీసుకొచ్చారు అనేది స్పష్టం అవుతుందని భయపడాల్సిన అవసరం లేదని, రాష్ట్రంలో ప్రతిపక్షాలు ప్రజా సంఘాలు అందరూ మీ తరపున ఉన్నామని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వంశి రెడ్డి, జనసేన పార్టీ నాయకులు సిహెచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ అధికార పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం లా అంగన్వాడీలపై యస్మా ప్రయోగించడం దుర్మార్గమైన చర్యని అన్నారు. అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాల్సింది పోయి నిర్బంధంవిధించడం పిరికిపంద చర్య అని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి బి బలరాం, జిల్లా కార్యదర్శి కోణాల భీమారావు మాట్లాడుతూ ఏస్మా లాంటి చట్టాన్ని ఎక్కడ ఉపయోగించాలో తెలియనటువంటి వైసీపీ ప్రభుత్వం కళ్ళు మూసుకుని దుర్మార్గంగా వ్యవహరిస్తుందని తగిన గుణపాఠం ప్రజలే చెప్తారని అన్నారు. అక్క చెల్లెమ్మలు 28 రోజులుగా నడిరోడ్డు మీద ఉన్నారంటేనే ఆలోచించాల్సిన విషయం కానీ ప్రభుత్వం అలాంటి ఆలోచనకు వెళ్లకుండా చౌకబారు వ్యవహారంతో వ్యవహరిస్తుందని అన్నారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుంటే మరింత ఉధృతమైన పోరాటానికి సిద్ధపడతారని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతుల సంఘం, కులవ్యక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు జక్కం శెట్టి సత్యనారాయణ, మామిడి శెట్టి రామాంజనేయులు, కే క్రాంతి బాబు మాట్లాడుతూ అంగన్వాడీల పోరాటానికి ముందుండి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. వ్యవసాయ కార్మికులు దళితులు చిన్న సన్నకారు రైతుల మహిళలకు పిల్లలకు ఉపయోగపడే అంగన్వాడీ కేంద్రాలను మరింత పటిష్టంగా తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదని వారన్నారు. గుడ్డి చట్టాలను వెనక్కి తీసుకుని అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాజా రామ్మోహన్ రాయ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి కళ్యాణి, భీమవరం బార్ అసోసియేషన్ నాయకులు మొగళ్ళ వెంకటరమణ, టిడిపి నాయకులు ఎద్దు యేసు పాదం, మెరగన నారాయణమ్మ తదితరులు మాట్లాడారు. ఈ సమావేశంలో బండి రమేష్, సుబ్రహ్మణ్యం రాజు, వెంద్ర శ్రీనివాస్, మాదాసు కనకదుర్గ, సబీనా బేగం, సిఐటియు నాయకులు ఇంజేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు దూరదృష్టితో అభివృద్ధి

- **జగన్ పాలనలో దోపిడీకి తెర**
- **ఆర్థిక వ్యవస్థ దివాళాతో అప్రతిష్ట**
- **మండిపడ్డ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్**

**అనంతపురం, జనవరి8(శ్రీచక్ర) :**

చంద్రబాబునాయుడు ఎంతో ముందు చూపుతో రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తే..జగన్ ధనయజ్ఞం చేస్తున్నారని టిడిపి సీనియర్ నేత ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మండిపడ్డారు. మద్యనిషేధం కాస్తా కాసులవేట పథకంగా మారిందన్నారు. ఆర్థికంగా రాష్ట్రం దివాళా తీసిందన్నారు. ఇకపోతే గత ఐదేళ్లలో అభివృద్ధి ఆగిందని అన్నారు. ఒక్క రోడ్డు కూడా వేయలేని దుస్థితిని చూశామని అన్నారు. చంద్రబాబు హయాంలో రాయలసీమకు నీటి తరలింపు కోసం ముచ్చుమర్రి చేపట్టి నీటి తరలింపును సాకారం చేశారని అన్నారు. హంద్రీ-నీవా ద్వారా కుప్పంకు నీళ్లు ఇవ్వాలని లక్ష్యంతో పుంగనూరు నుంచి కుప్పం వరకు రూ.800 కోట్లు ఖర్చుచేసి కాలువలు, కల్వర్టులు, బ్రిడ్జిలు కట్టించారని తెలిపారు. పులివెందులకు గండికోట నుంచి నీళ్లు ఇచ్చినట్లు తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మట్టి పనులు చేపట్టి జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేశారన్నారు. రాయలసీమ జిల్లాలను సస్యశ్యామలం చేసేందుకు ప్రాజెక్టులు చేపట్టిన ఘనత చంద్రబాబుదే అని అన్నారు.గోదావరిలో 1000 టీఎంసీల నీళ్లు వృథాగా సముద్రంలో కలుస్తున్నాయని, వాటిని వాడుకుని రాయలసీమకు నీళ్లు తేవాలని పట్టిసీమ కడితే దానిపై లేనిపోని ఆరోపణలు చేయడం తగదన్నారు. పట్టిసీమ ద్వారా 16 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చి పంటలు కాపాడిన ఘనత నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుదేనన్నారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేసే అవస్థలు లేకుండా ఆనాడు చర్యలు తీసుకున్న ఘనత చంద్రబాబుదని అన్నారు. రాజకీయాలకతీతంగా ప్రతి లబ్ధిదారునికి రేషన్‌కార్డులు, పింఛన్లు అందించిన ఘనత తెదేపాకే దక్కిందన్నారు. ప్రతి పేదకుటుంబం సంక్రాంతిని ఆనందంగా జరుపుకోవాలనే లక్ష్యంతో ఆనాడు చంద్రబాబునాయుడు సంక్రాంతి కానుకలను అందిస్తే ఇప్పుడు రేషన్ కూడా రాని దుస్థితి కల్పించాన్నారన్నారు. మహిళలకు ఎపిలో రక్షణ లేకుండా పోయిందని కేశవ్ అన్నారు. చంద్రబాబునాయుడును విమర్శించే స్థాయి వైకాపా నేతలకు లేదని పేర్కొన్నారు.

## మహిళల ఉచిత బస్ ప్రయాణంలో ఇబ్బందులు

**హైదరాబాద్, జనవరి8(శ్రీచక్ర) :**

టీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికులు ఒరిజనల్ ఆధార్ ఉంటేనే అనుమతిస్తామని ఆర్టీసి మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. నకలు లేదా జిరాక్స్ కాపీలు కాకుండా ఒరిజినల్ గుర్తింపు పత్రాలు చూపించాలని సజ్జనార్ ఆదేశించారు. ఒరిజినల్ గుర్తింపు కార్డులను చూపించాలని పదేపదే చెబుతున్నప్పటికీ కొంతమంది తమ స్మార్ట్ ఫోన్‌ల ఫొటోకాపీలు, కలర్ జిరాక్స్‌లను చూపిస్తున్నారని యాజమాన్యం దృష్టికి వచ్చిందన్నారు. దీనివల్ల సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని, ప్రయాణ సమయం కూడా పెరుగుతోందని ఎక్స్‌లో రాసుకొచ్చారు. మహాలక్ష్మి పథకం కింద బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని తెలంగాణ మహిళలకు వర్తింపజేస్తున్నట్లు తెలిపారు.

## సంక్రాంతి సందర్బంగా భీమవరం రూరల్ సర్కిల్ పరిధిలో 235 మంది బైండోవర్





**భీమవరం, జనవరి 8 (శ్రీచక్ర) :**

పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పి యు వి రవి ప్రకాష్ ఉత్తర్వుల మేరకు భీమవరం డి.ఎస్.పి బి .శ్రీనాధ్ గ అదేశాల మేరకు రానున్న సంక్రాంతి సందర్భంగా ఏవిధమైన పేకాట, కోడిపంధాలు, జూదం నివారించు నిమిత్తం భీమవరం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై.సత్య కిషోర్ అధ్వర్యంలో సర్కిల్ పరిధిలో గల భీమవరం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ, వీరవాసం పోలీస్ స్టేషన్ పాలకోడేరు పోలీస్ స్టేషన్ ఎస్సై లు కోడికత్తులు కట్టే 14 మందిని, పందెంలు నిర్వహిచే భరి(స్థలాలు )యజమానులు 8 మందిని, జూదములు నిర్వహించె 16మందినీ మరియు జూదంలో అలవాటుపడిన నేరస్థులను 197మందిని మండల ఎగ్జిక్యూటువ్ మేజిస్ట్రేట్ వద్ద హాజరు పరిచి వారివద్ద 3లక్షల షూరిటి బై%శీ%డోవర్ జరిగిందని పోలీసులు తెలిపారు.ఎక్కడైనా ఏవిధమైన జూదం నిర్వహించిన యెడల 9440796645 ఫోన్ నెంబర్ కు తెలియపర్చగలరని సీఐ సత్య కిషోర్ కోరారు.

## అవ్వా తాతల కష్టాలు తిర్చీన సీఎం జగన్

- **వైసిపి దెందులూరు మండలం అధ్యక్షులు కామిరెడ్డి నాని**



**దెందులూరు, జనవరి 8 (శ్రీచక్ర) :**

రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలందరికీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేవుడని వైఎస్ఆర్సిపి దెందులూరు మండల అధ్యక్షులు కామి రెడ్డి నాని అన్నారు. సోమవారం గ్రామంలో పెన్షన్ తీసుకునే ఇంటికి వెళ్లి నగదును అందజేశారు. స్వయంగా మండల పార్టీ అధ్యక్షులు కామరెడ్డి నానిని చూసి అవ్వ అక్కున చేర్చుకుంది. మూడు వేల రూపాయల పెన్షన్ అందించిన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి లకు అవ్వా తాతలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామిరెడ్డి నాని మాట్లాడుతూ పాదయాత్రలో అవ్వదాతలు పడుతున్న బాధలను చూసి వారికి ఎటువంటి కష్టం రాకుండా ఉండాలనే ఉద్దేశంతో సీఎం జగన్మోహన్ రెడ్డి మూడు వేల రూపాయల రూపాయల పెన్షన్ అందించడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వాలు హయాంలో ఇచ్చే పెన్షన్ వృద్ధాప్యంలో ఉన్న అవ్వ తాతలకు సరిగా సరిపోయేది కాదని వారి కష్టాలను తీర్చేందుకు ముఖ్యమంత్రి జగన్ నవరత్నాలలో భాగంగా మూడు వేల రూపాయల పెన్షన్ ఇవ్వటం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్ తదితరులు ఉన్నారు.

# పూర్ణకుంభం సర్కిల్ సిద్ధం చేయండి - కమిషనర్ హరిత



**తిరుపతి, జనవరి 8 (శ్రీచక్ర) :**

పూర్ణకుంభం సర్కిల్ పనులు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. తిరుపతి ఆర్టీసి బస్టాండ్ వద్ద శ్రీనివాససేతు క్రింద ఏర్పాటు చేస్తున్న సుందరీకరణ పనుల్లో భాగంగ జరుగుతున్న పనులను సోమవారం కమిషనర్ హరిత పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ హరిత మాట్లాడుతూ ఇదే సర్కిల్లో గతంలో పూర్ణకుంభం ప్రతిమ, ఎమ్మెస్ సుబ్బలక్ష్మీ విగ్రహాం, తెలుగుతల్లి విగ్రహాం వుండేదని, శ్రీనివాససేతు నిర్మాణంలో భాగంగా విగ్రహాలను భద్రపర్చ డం జరిగిందని వివరించారు. శ్రీనివాససేతు నిర్మాణం పూర్తి అయి నందున ఇదే సర్కిల్లో పూర్ణకుంభం ప్రతిమను, ఎమ్మెస్ సుబ్బలక్ష్మి, తెలుగుతల్లి విగ్రహాలను, అదేవిధంగా సపాయి మిత్ర కార్మికుల విగ్రహాలను కూడా ఈ సర్కిల్ నందే ప్రతిష్టించడం జరుగుతుందన్నారు. త్వరగా పనులు పూర్తి చేసి విగ్రహాలు ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని, అదేవిధంగా విగ్రహాల కూడళ్ళలో సుందరీకరణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని, పచ్చదనం పెంపుపై శ్రద్ధ తీసుకోవాలని మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్ కు కమిషనర్ హరిత ఆదేశాలు జారీ చేసారు.

# శ్రీ గోవిందరాజస్వామి వారి ఆలయంలో శ్రీ ఆండాళ్ నీరాటోత్సవాలు ప్రారంభం





**తిరుపతి, జనవరి 8 (శ్రీచక్ర) :**

తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో శ్రీ ఆండాళ్ నీరాటోత్స వాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. 13వ తేదీ వరకు జరుగనున్నాయి. ఈ సందర్భంగా ఉదయం 5.30 గంటలకు శ్రీ ఆండాళ్ అమ్మవారు ఊరేగింపుగా బయల్దేరి శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయ మాడ వీధులు, చిన్నబజారు వీధి, శ్రీకోదండరామాలయం మాడ వీధుల గుండా రామచంద్ర కట్టపై గల నీరాడ మండపానికి చేరుకున్నారు. అక్కడ అమ్మవారికి అభిషేకం, ఆస్థానం చేపట్టారు. ఆండాళ్ అమ్మవారు స్వామివారి కోసం చేసిన తపస్సుకు ప్రతీకగా ఈ ఉత్సవం నిర్వహిస్తారు. సాయంత్రం వరకు అమ్మవారు అక్కడే ఉండి భక్తులకు దర్శన మిచ్చారు. సాయంత్రం శ్రీ ఆండాళ్ అమ్మవారు శ్రీ కోదండరామాలయం చుట్టూ ప్రదక్షిణ చేసి ఊరేగింపుగా తిరిగి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయానికి చేరుకు న్నారు. ఈ విధంగా ఏడు రోజుల పాటు ఈ ఉత్సవం సాగుతుంది. ఈ కార్య క్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శాంతి, ఏఈవో మునికృష్ణారెడ్డి, సూపరిం టెండెంట్లు నారాయణ, మోహన్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు రాధాకృష్ణ, ధనుంజయ పాల్గొన్నారు.

# చెన్నూరు ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగిన ముగ్గుల పోటీలు



**గూడూరు రూరల్, జనవరి 8 (శ్రీచక్ర) :**

సంక్రాంతి సందర్భాన్ని పురస్క రించుకొని చెన్నూరు బాలుర ఉన్నత పాఠ శాలలో గ్రామస్తులకు ముగ్గుల పోటీలు నిర్వ హించి బహుమతులు ప్రధానం చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి టి.బాలనాగమ్మ ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి పండుగ వాతావారణాన్ని కలిగించారు. విద్యార్థులు గాలిపటాలు ఎగుర వేయడం పాఠశాల ఆవరణమంతా అందమైన ముగ్గులతో మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు ఆటవిడుపు కలిగించారు. ఈకార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయినులు శ్రీమతి పి.శ్రీవాణి, శ్రీమతి జె.లోకేశ్వరి,శ్రీమతి ఎస్.కె.జమీలా ఇన్ ఛార్జి ప్రధానోపాధ్యాయులు పి.సందాని,ఉపాధ్యాయులు ఎ.రాజశేఖర్,కె.శ్రీనివాసరావు, పి.శంకరయ్య, సిహెచ్.గోపి ఎం.రాఘవేంద్రరావు, సిహెచ్.నజీర్,మల్లికార్జున, జయ ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించిన పాఠశాల సిబ్బందిని, విద్యార్థులను అభినందించారు.

# వికెఆర్‌వై కాలనీలో అక్రమ కట్టడాలపై తహసీల్దార్ గౌరి శంకర్ రావు ఉక్కుపాదం

- **కబ్జా కోరులు ఎంతటి వారైనా వదలం కేసులు నమోదు చేస్తాం : తహసీల్దార్ గౌరీ శంకర్రావు**


**వరదయ్యపాలెం, జనవరి 8 (శ్రీచక్ర) :**

వరదయ్య పాలెం మండలం లోని చిన్న పాండూరు పంచాయతీ పరిధిలో వికె ఆర్ వై కాలనీ లో పట్టాలు పొందని అక్రమ కట్టడాలు వందల సంఖ్యలో వెలుస్తున్నాయి. రాత్రికి రాత్రే అక్రమ కట్టడాలు వెలుస్తున్నాయి. పూరి పాకాలతో ప్రారంభం అయ్యి బిల్డింగ్ ల శాశ్వత కట్టడాలు కట్టుతున్న వైనం 13 ఎకరాల్లో ఏర్పటైనా ఎస్టీ కాలనీ ఇప్పుడు 40 ఎకరాలకు చేసింది బైట రాష్టాలనుండి వచ్చి పట్టాలు లేని ప్రభుత్వ భూనికి కబ్జా చేసి దర్జాగా అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ అధికారులు జాడ లేదు. అంబేద్కర్ భవన నిర్మాణం చేపట్టుటకు. అదేవిదంగా గుడి. వాటర్ ట్యాంక్ నిర్మాణం కొరకు ఏర్పాటు చేయుటకు నిర్మాణం అయినా స్థలం ఒక ఎకరా వరకు అన్యా క్రాంతం అయింది. స్థానికంగా ఉన్న నాగయ్య అనే వ్యక్తి కబ్జా చేసి ఇతర్ల వద్ద సెంటు కు 3 లక్ష ల చొప్పున తీసుకోని అమ్ముకుంటున్న వైనం దీని పై స్పందించి న గ్రామస్తులు సోమవారం మండలం తహసీల్దార్ గౌరీ శంకర్రావు కలిసి అంబేద్కర్ భవన నిర్మాణ. మరియు గుడి వాటర్ ట్యాంక్ స్థలం కబ్జా కోరుల నుండి విడిపించాలని కోరారు. స్పందించి న తహసీల్దార్ వెంటనే అరై వేణు గోపాల్. వీఆర్వో చలపతి కి ఆదేశాలు జరిచేసారు. కబ్జా కు గురైన అంబేద్కర్ భవన నిర్మాణం. మరియు గుడి. వాటర్ ట్యాంక్ స్థలం లో రెవిన్యూ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలనీ అదేచించారు. అక్రమ కట్టడాలను వెంటనే తొలిగించాలని కబ్జా కోరుల పైన కేసులు పెట్టాలని అదేచించారు.



# ఇంటికి దారి సమస్యకు పరిష్కారం చూపండి

**వరదయ్యపాలెం, జనవరి 8 (శ్రీచక్ర) :**



వరదయ్యపాలెం మండలం, పాండూరు సచివాలయం పరిధిలోని బీసీ కాలనీ(ముత్తరాశి పాలెం)నందు చిట్టెటి సుబ్రహ్మణ్యం,తన ఇంటికి దారి సౌకర్యం కల్పించాలని మండల తహసీల్దార్ గౌరీ శంకర్ కు వినతిపత్రం సమర్పించారు.తన కుటుంబపెద్దలు గత 20సంవత్సరాలనుండి ఇందిరమ్మ ఇళ్ల ద్వారా ఇళ్ళు నిర్మించుకుని, పంచాయతీకిపన్నులు కట్టుకుంటూ,నివసిస్తున్నామని తహసీల్దార్ కు తెలిపారు.దారి సమస్యకు శాశ్వత పరిష్కారము చూపాలి అని వినతిపత్రంలో పేర్కొన్నారు.కొందరు ప్రభుత్వ రెవిన్యూ సిబ్బంది తనను ఇబ్బంది పెడుతున్నారని,దిక్కు ఉన్న చోట చెప్పుకో అని అనుటున్నారని తహసీల్దార్ కు తెలియజేసినట్టు,చిట్టెటి సుబ్రహ్మణ్యం తెలిపారు.దీనిపై స్పందించిన తహశీల్దార్ గౌరీ శంకర్రావు,విఆర్ఓ ఆదిలక్ష్మికి తగు సూచనలు ఇచ్చి,సమస్య పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# ఎంత మంది ఇన్చార్జులు మారిన గెలుపు చంద్రబాబుదే

**గూడూరు, జనవరి 8 (శ్రీచక్ర) :**



ప్రభుత్వం ఎంత మంది ఇంచార్జ్ లను మార్చిన, ఈ పరి పాలనకు చరమ గీతం పాడి, ప్రజలు ఎన్నుకోబోయేది చంద్ర న్ననే మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ పార్టీ కార్యాలయం నందు మీడియా సమావేశంలో మాట్లాడుతూ అబద్ధపు మాటలు హామీలు చెప్పి అధికారం చేపట్టి



అందరిని మోసం చేసింది ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 57 నెలలు అవుతుంది ఈ రాష్ట్రంలో ఏమి అభివృద్ధి జరిగిందో ప్రజలకు స్పష్టమైంది రైతుకు ఉరి వేసి ఇరిగేషన్ ను బలి చేశారు పచ్చని రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు రాష్ట్రానికి జీవనాడైన పోలవరాన్ని పూర్తి చేస్తానని కల్లబొల్లి మాటలు చెప్పి కాలాన్ని గడిపేశారు చీకట్లోకి యువత భవితిని నెట్టేశారు గతంలో చంద్రబాబు ఉద్యోగాలు తెస్తే ఈ ప్రభుత్వం గంజాయిని తీసుకొచ్చింది సంక్షేమ రాష్ట్రాన్ని కాకుండా సంక్షోభ రాష్ట్రం గా తయారు చేశారు చంద్రబాబు కట్టిన టిట్కో ఇళ్లకు ఈ ప్రభుత్వ రంగులు వేసుకొని మేమే కట్టాం అని అంటున్నారు.విజన్ కలిగిన అధినేతకి రంగులేసుకునే అధినేతకి తేడా ఏంటో ప్రజలు గమనించారు రేపు చంద్రబాబు అధికారంలోకి రాగానే అమరావతిని రాజధానిగా తీర్చిదిద్దుతారు ఈ ప్రభుత్వం 95% ప్రజా మద్దతు కోల్పోయి, ఇన్చార్జిలను మారుస్తూ కూర్చుంది ఎంతమందిని మార్చిన రాబోయేది చంద్రబాబు నాయుడు తెలిపినారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి,పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, కొండూరు వెంకటేశ్వర్ల రాజు,జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య,పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఇజ్రాయిల్ కుమార్, రాష్ట్ర మహిళా కార్యదర్శి గుండాల లీలావతి, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు ఎండీ అబ్దుల్ రహీం, పార్లమెంటు సాధికార బి సి సభ్యులు రాజేంద్ర, చిల్లకూరు మండల బి సి అధ్యక్షులు మేకల కుమార్, మైనార్టీ నాయకులు అలీ హుస్సేన్, నాజరుద్దీన్, సిరాజ్, మోబిన్, నారాయణ గౌడ్, యువత ఎగిరెడ్డి వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా నేదురుమల్లి జన్మదిన వేడుకలు

**బాలాయపల్లి, జనవరి 8 (శ్రీచక్ర) :**



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకటగిరి సమన్వయకర్త నేదురుమల్లి రాంకు మార్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల పార్టీ కన్వీనర్ వెందోటి కార్తిక్ రెడ్డి, రాష్ట్ర మహిళ అధికార ప్రతినిధి రాయి దేవికా చౌదరిల ఆధ్వ ర్యంలో అంగరంగ వైభవంగా సోమ వారం జరిగింది. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లా డుతూ నేదురు మల్లి కుటుంబం వెంకటగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడ్డారని గుర్తు చేశారు. రామ్ కుమార్ రెడ్డి ఆయురా ఆరోగ్యాలుగా ఉండాలని ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టారు. అనంతరం రాయి దేవిక చౌదరి మాట్లాడుతూ మంచి కుటుంబానికి అన్ని మంచిలే రోజులే వస్తాయి నేదురు మల్లి కుటుంబం అంటే ఒక గుర్తింపు ఉందన్నారు. అనంతరం 30 కేజీల కేక్ ని కట్ చేసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్వేపల్లి సురేష్ రావెళ్ల వెంకటకృష్ణ నాయుడు, కాటూరు ప్రసాద్ రెడ్డి, బాలాయపల్లి సహకార సంఘం అధ్యక్షుడు పల్లంటి రాంబాబు నాయుడు, కోనంగుంట సురేష్, రామ్మూర్తి యాదవ్,రాజా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అండగా ఉంటా

**బాలాయపల్లి, బాలాయపల్లి, జనవరి 8 (శ్రీచక్ర) :**

పదవ తరగతి విద్యార్థులకు అండగా ఉంటు పూర్తి సహకారాలు అందిస్తామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ వెందోటి కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా మండలంలో ని వెంగమాంబ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు సంబంధించిన సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేదురమల్లి కుటుంబం కోసం తాము శక్తివంచన లేకుండా చేస్తామన్నారు. అంతేకాకుండా వారి పేరు మీద మండలంలోని అన్ని పాఠశాలలో ఉన్న పదోవ తరగతి విద్యార్థులకు పరీక్షల సామాగ్రిని అందజే స్తామన్నారు. అనంతరం రాష్ట్ర మహిళ అధికార ప్రతినిధి రాయి దేవిక చౌదరి మాట్లాడుతూ తమ వంతు సాయం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంబాబు నాయుడు, సురేష్, వెంకట కృష్ణమనాయుడు, గ్రామ సర్పంచి బాపనపల్లి వెంకటసుబ్బయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అక్రమ రవాణాను నిరోధించేందుకు వాహనాలు తనిఖీ

**కోట, జనవరి 8 (శ్రీచక్ర) :**

రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కోట గూడూరు రోడ్డులో నగదు,లిక్కర్ తదితర అక్రమ రవాణా ను నిరోధించేందుకు కోట ఎస్.ఐ పి.నాగబాబు ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలును తనిఖీ చేయడం జరిగింది. ఈ మేరకు సోమవారం ఉదయం నుండి విద్యానగర్ నుండి గూడూరు కు వెళ్లే రోడ్డు పై వాహనాలును తనిఖీ చేసే ఏర్పాట్లును ప్రారంభించడం జరిగిందని ఎస్.ఐ నాగబాబు తెలిపారు. అంతేకాకుండా ఎవరైనా అక్రమంగా నగదు, లిక్కర్,తదితర లాంటివి రవాణా చేస్తే అలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వారి వెంట పోలీసు సిబ్బంది కృష్ణమూర్తి,వెంకటేశ్వర్లు ఉన్నారు.



## ప్రభుత్వ హాస్పిటల్స్ సూపర్డెంట్ పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమం



**గూడూరు రూరల్, జనవరి 8 (శ్రీచక్ర) :**

గూడూరు పట్టణంలోని ప్రాంతీయ ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ షరీనా జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పలువురు డాక్టర్లు, సిబ్బంది తదితరులు కలిసి ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ షరీనా జన్మదినం సందర్భంగా ఆమె సేవా కార్యక్రమం చేపట్టారు. సొంత నిధులు 30వేల రూపాయల వరకు వెచ్చించి పారిశుధ్య, సెక్యూరిటీ సిబ్బందికి నిత్యావసర వస్తువులు అందజేశారు.

## నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా గిరిజనులకు దుప్పట్లు, అన్నం పొట్లాలు పంపిణీ

- సంతోషం వ్యక్తం చేసిన నిరుపేద గిరిజన కుటుంబాలు



**కోట, జనవరి 8 (శ్రీచక్ర) :**

వైయస్సార్సీపి తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా కోట మండలంలోని తిన్నెలపూడి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సాయి నగర్ గిరిజన కాలనీలో నివసిస్తున్న 30 కుటుంబాలకు వి. సుబ్రహ్మణ్యం,వి.మేరి కుట్టి దంపతుల ఆధ్వర్యంలో గూడలి ఉపసర్పంచ్ పల్లెమల్లు.విజయ సారధి రెడ్డి చేతుల మీదుగా అన్నం పొట్లాలు,దుప్పట్లను అందజేయడం జరిగింది. అదేవిధంగా నాన్ రెసిడెన్షియల్ ట్రైనింగ్ సెంటర్ (బ్రిడ్జి స్కూల్,ఎన్ ఆర్ టి సీ)నందు టీచర్ గా విధులు నిర్వహిస్తున్న వి. మేరీ కుట్టి కోరిక మేరకు గిరిజనులకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని వారు తెలిపారు. అనంతరం గూడలి పంచాయితీ వైసిపి యువ నాయకులు పాములూరు నాగార్జున మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని వైసీపీ నాయకులు వేమారెడ్డి.షనీల్ కుమార్ రెడ్డి యూత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మెట్టు. నాగేంద్ర,తిరుమల, సుబ్రహ్మణ్యం,గిరిజనులు ఉన్నారు.

## ఎస్మా జీవోను తక్షణమే రద్దు చేయాలి

- కోట అంగన్‌వాడీ ఉద్యోగస్తులు డిమాండ్



**కోట, జనవరి 8 (శ్రీచక్ర) :**

రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలపై జారీ చేసిన ఎస్మా జీవో నంబర్ టు ను తక్షణమే రద్దు చేసి తమ డిమాండ్లకు పరిష్కారం చూపాలని అంగన్వాడీ ఉద్యోగస్తులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక అంగన్వాడీ ప్రాజెక్టు కార్యాలయం ముందు విడుదల చేసిన ఎస్మా జీవో నంబర్ టు పేపర్లను తగలబెట్టడం జరిగింది. అనంతరం అంగన్వాడి ఉద్యోగస్తులు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను క్షుణ్ణంగా పరిశీలించి తగు న్యాయం చేయాలని కోరారు. తమ సమస్యలకు పరిష్కారం లేకపోతే ప్రాణాలు సైతం లెక్క చేయమని ధ్వజమెత్తారు. గత 28 రోజుల నుండి పలు డిమాండ్లపై అలుపెరగని నిరసనలు తెలుపుతుంటే రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చలనం లేదని వాపోయారు.

## చిట్టేడులో హాస్టల్ విద్యార్థినులకు ముగ్గులపోటీలు




**కోట, జనవరి 8 (శ్రీచక్ర) :**

గూడూరు ఏ ఎస్ డబ్ల్యూ ఓ ఆధ్వర్యంలో కోట మండలంలోని చిట్టేడులోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహమం,కోట సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహముల విద్యార్థినులకు ముందుస్తు సంక్రాతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. అనంతరం ఈ పోటీలలో చిట్టేడు వసతి గృహం విద్యార్థునులకు మొదటి బహుమతి,కోట బాలికల స్వగృహముకు ద్వితీయ, తృతీయ బహుమతులు రావడం జరిగిందని హాస్టల్ వార్డెన్ లు ఉషారాణి,పద్మజ లు తెలిపారు. అనంతరం ఆటల పోటీలు లెమన్ స్పూన్ రన్నింగ్ రేస్ నిర్వహించి ఏఎస్ డబ్ల్యూ బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎస్ డబ్ల్యూ మనోజ్,పద్మజ,ఉషారాణి, మహేంద్ర,రవి,మణికన్నన్, కిషోర్,సంతోష్,తదితర వసతి గృహ వార్డెన్లు పాల్గొన్నారు.

# సంక్రాంతి వేడుకలు



**బాలాయపల్లి, జనవరి 8 (శ్రీచక్ర) :**

మండలంలోని వెంగమాంబపురం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో సోమవారం అంగరంగ వైభవంగా సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల చేత రంగవల్లి నిరపించి బహుమతులు అందజేశారు. అనంతరం కోలాటం బాలికలు చేయడంతో చూపర్ లను ఆకట్టుకుంది. ఇక గొబ్బి పాటలు పాడి ఉపాధ్యాయులను చిన్నారులు మైమర్పించారు. సాంప్రదాయాలు గుర్తుకు వచ్చేలా రంగవల్లిని తీర్చిదిద్దడంతో ఉపాధ్యాయు లు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానం ఉపాధ్యాయురాలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజుల సమస్యలను నెరవేరుస్తాను

- శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూధన్ రెడ్డి హామీ

**కోట, జనవరి 8 (శ్రీచక్ర) :**



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని మహేష్ కళ్యాణ మండపంలో స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు చిట్టేటి చిన్నా ఏర్పాటు చేసిన ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనానికి విశిష్ట అతిధిగా స్థానిక శాసనసభ్యులు శ్రీ బియ్యపు మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు సీనియర్ ముదిరాజ్ నాయకులు టీ కే తిమ్మరసు ముదిరాజ్,రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ డైరెక్టర్లు మాధవరావు ముదిరాజ్,ధనుంజయ రెడ్డి, ముదిరాజ్,రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు శ్రీరామ్ గురుస్వామి ముదిరాజ్,చిట్టేడు సొసైటీ మాజీ చైర్మన్ ఉలవకాయల ప్రసాద్ ముదిరాజ్,గుమ్మడి శేఖర్ ముదిరాజ్,నాగముంతల శ్రీధర్ ముదిరాజ్,నన్నెమేల శ్రీనివాసులు ముదిరాజ్ సమ్మేళన కార్యక్రమ నిర్వాహకులూ చిట్టేటి చిన్నా అలియాస్ చంద్రశేఖర్ ముదిరాజ్,మొదలగు నాయకులు ముదిరాజుల ముఖ్యమైన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగింది. రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ కొర్నా వెంకటనారాయణ రావు ముదిరాజ్,పల్నాడు జిల్లా మాచర్లలో నిర్వహించిన ముదిరాజ్ కళ్యాణమండపం శంకుస్థాపన కార్యక్రమానికి హాజరు కావలిసి ఉండినందున ఈ సభకు తన సందేశాన్ని పంపడం జరిగింది. ఈ సందర్భంగా ముదిరాజ్ సోదరులు అడిగినటువంటి పలు డిమాండ్లకు స్థానిక ఎమ్మెల్యే సానుకూలంగా ప్రతిస్పందించారు. 1) బీసీ-డి నుంచి బీసీ-ఏకి మార్పు చేయు ప్రక్రియను సీఎం జగన్మోహన్ రెడ్డి తో చర్చించి వారి ద్వారా ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. 2) ప్రముఖ పుణ్యక్షేత్రాలైన శ్రీకాళహస్తి,తిరుపతి పట్టణాల పరిధిలో ముదిరాజ్ కమిటీ భవనానికి అనువైన ప్రాంతంలో సరిపడా స్థలాన్ని కేటాయిస్తూ,ప్రభుత్వం ద్వారా బిల్డింగులకు నిధులు మంజూరు చేయిస్తానని, తన సొంత నిధులను కూడా కొంతమేర హెచ్చిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా లబ్ధిపొందుతున్న ప్రతిఒక్క అక్కా-చెల్లెమ్మ,అవ్వా-తాతలూ,యువకులూ,ముఖ్యమంత్రి ని బలపరిచి,వచ్చే ఎన్నికల్లో వైస్సార్సీపీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు,ముఖ్యంగా ఎమ్మెల్యే భవిష్యత్తును తెలుపుతూ సోది చెప్పిన చిన్నారి కార్యక్రమం ప్రేక్షకులను ఆకట్టుకుంది. కార్యక్రమానికిలి విచ్చేసిన మహిళలకు చీరలు,పురుషులకు పంచెలూ ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. అనంతరం కార్యక్రమ నిర్వాహకులైన చిన్నా ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందిచారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బి.మధుసూదన రెడ్డి,సీనియర్ ముదిరాజ్ నాయకులు టీ కే తిమ్మరసు ముదిరాజ్ ,రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ డైరెక్టర్లు మాధవరావు ముదిరాజు,ధనుంజయ రెడ్డి ముదిరాజ్,రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు శ్రీరామ్ గురుస్వామి ముదిరాజ్,చిట్టేడు సొసైటీ మాజీ చైర్మన్ ఉలవకాయల ప్రసాద్ ముదిరాజ్,గుమ్మడి శేఖర్,నాగముంతల శ్రీధర్ ముదిరాజ్,నన్నిమేల శ్రీనివాసులు ముదిరాజ్,సమ్మేళన కార్యక్రమ నిర్వాహకులూ చిట్టేటి చిన్నా అలియాస్ చంద్రశేఖర్ ముదిరాజ్,తదితర నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ షిరిడి అక్షయ సేవా సమితి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ

**కోట, జనవరి 8 (శ్రీచక్ర) :**



కోట పంచాయితీ కార్యాలయంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు శ్రీ శిరిడి సాయి అక్షయ సేవాసమితి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ మేరకు పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమం ద్వారా సర్పంచ్ ఇండ్ల వెంకట రమణమ్మ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, శ్రీ షిరిడి సాయి అక్షయ సేవాసమితి అధ్యక్షులు అల్లం రమణయ్య చేతులు మీదుగా కార్మికులకు దుప్పట్లును అందించారు.. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు అల్లం రమణయ్య మీడియాతో మాట్లాడుతూ 2002వ సంవత్సరం నుంచి దాతల దాతృత్వంతో నిరుపేదలకు తమ సంస్థ ద్వారా ఎన్నో సేవాకార్యక్రమాలను చేపడుతున్నామని అందుకు దాతలకు రుణపడి ఉన్నట్లుగా చెప్పారు.. హైదరాబాద్ కు చెందిన చలంచర్ల ప్రభాకర్ రావు జ్ఞాపకార్ధంగా వారి కుమారులు సుబ్రహ్మణ్య కుమార్, వేణుగోపాల్ దాతృత్వంతో ఈ రోజు కార్మికులకు దుప్పట్లును అందించడం జరిగిందన్నారు.. నిస్వార్థంతో తమ సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలను గుర్తిస్తున్న దాతలు తమ సంస్థ ద్వారా పేదలను ఆదుకోవడం ఆనందంగా ఉందన్నారు.. ఈ సేవాకార్యక్రమాలో దాతలు భాగస్వామ్యం కావాలని అల్లం రమణయ్య కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## మరోమారు అక్కసు వెళ్లగక్కిన కేటీఆర్


**హైదరాబాద్, జనవరి8(శ్రీచక్ర) :**

మాజీమంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ మరోమారు నోరు పారేసుకున్నారు. అధికారం పోవడంతో అక్కసు వెళ్లగక్కుతూనే ఉన్నారు. కాంగ్రెస్ ఇచ్చినవి 6 గ్యారంటీలు కాదు... 420 హామీలని ఫైరయ్యారు. గతంలోనే ఓ బుక్‌లెట్ విడుదల చేసి తన అక్కసు చాటుకున్న కెటిఆర్ తాజాగా మరోమారు నిజామాబాద్ పార్లమెంటె సెగ్మెంట్ సమీక్షలో సైతం ఇదే విషయం ప్రకటించారు. కాంగ్రెస్ హామీలపై తన అక్కసు వెళ్లగక్కారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలవడానికి అడ్డగోలుగా హామీలను ఇచ్చిందన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ చాలా హామీలపై మాట దాటేస్తుందని కేటీఆర్ విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా నిరుద్యోగ భృతి ఇవ్వలేమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తప్పించుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు.

# విజయ్ దేవరకొండ..రష్మికల పెళ్లి

**మరోమారు జోరుగా పుకార్లు..షికారు**

చిత్రరంగంలో పుకార్లు సమజమే. కొన్ని పుకార్లు అప్పుడప్పుడూ నిజం అవుతుంటాయి. అయితే కొన్నిసార్లు వీటిని తట్టుకోవడం కూడా కష్టమే. టాలీవుడ్ స్టార్ నటులు విజయ్ దేవరకొండ, రష్మిక గురించి పెద్దగా పరిచయం అక్కర్లేదు. ఇటీవలే విజయ్ దేవరకొండ ఖుషి సినిమాతో ప్రేక్షకుల ముందుకురాగా.. రష్మిక యానిమల్‌తో ఏకంగా బ్లాక్ బస్టర్‌నే ఖాతాలో వేసుకుంది. అయితే ఈ ఇద్దరూ గతకొంత కాలంగా వీళ్లిద్దరూ ప్రేమలో ఉన్నారని, త్వరలో పెళ్ళి కూడా చేసుకుంటారని సోషల్ మీడియాలో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. దీనికి తోడు అప్పుడప్పుడు వీరిద్దరూ కలిసి ఒకే లోకేషన్‌లో దిగిన ఫోటోలను వేర్వేరుగా ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తూ ఆ వార్తలకు మరింత బలం చేకూర్చుతున్నారు. ఇదిలావుంటే.. వీరికి సంబధించిన మరో న్యూస్ తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఇంతకీ ఆ విషయం ఏంటంటే.. ఈ టాలీవుడ్ స్టార్స్ త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నారట. పెళ్లికి సంబంధించిన ఏర్పాట్లు కూడా స్టార్ట్ అయినట్లు సమాచారం. ఇక ఫిబ్రవరి రెండవ వారంలో ఇద్దరూ తమ ఎంగేజ్‌మెంట్‌కు సంబంధించిన వార్తను అధికారికంగా ప్రకటించనున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇక ఇది చూసిన అభిమానులు ఇది ఫేక్ న్యూస్ అని అంటుడగా.. మరికొందరు వీరిద్దరి జోడి బాగుంటుందని, క్యూట్ పెయిర్ అని కామెంట్స్ చేస్తున్నారు.



# హనుమాన్ వసూళ్లలో 5 చొప్పున అయోధ్యకే

చరిత్రలో మైలురాయిగా నిలిచిపోయే ఘట్టం అయోధ్య రామమందిర నిర్మాణం. అటువంటి గొప్ప ఆలయ ప్రారంభోత్సవానికి నన్ను ఆహ్వానించడం చాలా ఆనందంగా ఉందని నటుడు చిరంజీవి అన్నారు. ఈ నెల 22న కుటుంబ సమేతంగా రామ మందిర ప్రారంభోత్సవానికి అయోధ్య వెళ్తున్నాను. ఈ 'హను-మాన్' సినిమాకు అమ్ముడుపోయిన ప్రతి టికెట్ నుంచి అయిదు రూపాయలు అయోధ్య రామమందిరానికి కానుకగా ఇవ్వనున్నట్టు నిర్మాత ప్రకటించారు. ఇది నిజంగా హర్షణీయం' అని చిరంజీవి అన్నారు. తేజ సజ్జా హీరోగా ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో కె.నిరంజన్‌రెడ్డి నిర్మించిన ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి చిరంజీవి అతిథిగా విచ్చేసి మాట్లాడారు. 'అమ్మానాన్నల తర్వాత నేను అమితంగా ఆరాధించే దైవం హనుమాన్. ఇది ఆయన నేపథ్యంతో కూడిన సినిమా కావడం నేను రావడానికి తొలి కారణమైతే, నా ముందు డైపర్‌లు వేసుకునే స్థాయినుంచి డయాస్ ఎక్కి మాట్లాడే స్థాయికి వచ్చిన తేజా ఇందులో హీరో కావడం మరొక కారణం. దర్శకుడు ప్రశాంత్‌వర్మ ఇంకో కారణం. హనుమ అంటే ఒక ఇన్‌స్పైరింగ్ పర్సనాలిటీ. థియేటర్లు తక్కువగా దొరికినా పర్లేదు. ఇది పరీక్షా సమయం. కంటెంట్ బావుంటే విజయాన్ని ఎవరూ ఆపలేరు' అని చిరంజీవి అన్నారు. 'చిరంజీవిగారునా జీవితంలో లేకపోతే నేను ఇక్కడ ఉండేవాడ్ని కాదు. నన్ను హీరోగా నిలబెట్టిన ప్రశాంత్‌వర్మ ఈ సినిమాతో నన్ను సూపర్‌హీరోని చేశాడు. రామ్‌చరణ్‌కి రాజమౌళి, రవితేజకు పూరీజగన్నాథ్, ఈ తేజాకు ప్రశాంత్‌వర్మ అని సగర్వంగా చెబుతున్నా. నేను ఉత్సవవిగ్రహాన్ని మాత్రమే. మూలవిరాట్ ప్రశాంత్‌వర్మ..' అని హీరో తేజా అన్నారు. 'సినిమా తీయడం పెద్ద యుద్ధం. ఈ యుధంలో నేను వాడిన ఆయుధం తేజా. అందరూ కష్టపడి పనిచేశారు. ఇది హనుమంతులవారి కథ కాదు. ఒక సామాన్యుడికి ఆంజనేయ శక్తులొస్తే ధర్మంకోసం ఎలా పోరాడాడు అనేది ఈ కథ' అని దర్శకుడు ప్రశాంత్ వర్మ చెప్పారు. ఇంకా నిర్మాత నిరంజన్‌రెడ్డి, వరలక్ష్మి శరత్‌కుమార్, అమృత అయ్యర్, తదితరులు మాట్లాడారు.

# వ్యూహం విచారణ నేటికి వాయిదా

ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ దర్శకత్వంలో రూపొందిన 'వ్యూహం' సినిమా విడుదలపై విచారణను తెలంగాణ హైకోర్టు మంగళవారానికి వాయిదా వేసింది. ఈ సినిమాపై చిత్ర నిర్మాత దాసరి కిరణ్ కుమార్ వేసిన పిటిషన్ ను హైకోర్టు ఈరోజు విచారించింది. ఈ సందర్భంగా సినిమా సెన్సార్ సర్టిఫికెట్ తో పాటు రికార్డ్స్ ను కోర్టుకు సెన్సార్ బోర్డు సమర్పించింది. అయితే సెన్సార్ బోర్డు ఇచ్చిన రికార్డులను చూసిన అనంతరం విచారణ చేపడతామని హైకోర్టు తెలిపింది.





# సంక్రాంతి బరిలో అగ్రహీరోలు

**మహేశ్ బాబు, నాగార్జున, వెంకీల చిత్రల విడుదల**

సంక్రాంతికి థియేటర్లు అన్నీ కళకళలాడనున్నాయి. చాలారోజుల తర్వాత సీనియర్ హీరోలు అయిన వెంకటేశ్, నాగార్జున.. సంక్రాంతి బరిలో పోటీకి దిగుతున్నారు. ఇక వీరితో సూపర్ స్టార్ మహేశ్ బాబు కూడా యాడ్ అయ్యారు. వీరితో పాటు కంటెంట్‌ను నమ్మి బరిలోకి దిగుతామంటూ యంగ్ టాలెంట్ తేజ సజ్జా, ప్రశాంత్ వర్మ కూడా సిద్ధమయ్యారు. ఇక సంక్రాంతి రేసులో నిలబడిన తెలుగు సినిమాలకే థియేటర్లు దొరకక ఇబ్బందులు పడుతుంటే.. ఒక తమిళ డబ్బింగ్ చిత్రం కూడా పోటీకి సిద్ధమయ్యింది. ముందుగా సంక్రాంతి బరిలో దిగనున్న అన్ని సినిమాల్లో 'గుంటూరు కారం'కే ఎక్కువగా హైప్ క్రియేట్ అయ్యింది. టాలీవుడ్‌లో మహేశ్ బాబు, త్రివిక్రమ్ కాంబినేషన్‌కు ఒక రేంజ్‌లో క్రేజ్ ఉంది. ఇప్పటివరకు వీరి కాంబినేషన్‌లో రెండు సినిమాలు రాగా.. హ్యాట్రిక్ చిత్రంగా తెరకెక్కింది 'గుంటూరు కారం'. జనవరి 12న విడుదల కానున్న ఈ సినిమాలో మహేశ్ బాబుకు జోడీగా శ్రీలీల నటించింది. సెకండ్ హీరోయిన్‌గా మీనాక్షి చౌదరి నటించింది. ప్రకాశ్ రాజ్, ఈశ్వరి రావ్, జగపతి బాబు ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఇప్పటికే 'గుంటూరు కారం'కు తమన్ అందించిన మ్యూజిక్.. ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంది. గుంటూరు కారం'తో పోటీ అయినా పరవాలేదని, తమ కంటెంట్ మీద తమకు నమ్మకంతో ఉందని అదే రోజు విడుదలకు సిద్ధమయ్యారు 'హనుమాన్' మేకర్స్. తేజ సజ్జా, ప్రశాంత్ వర్మ కాంబినేషన్‌లో తెరకెక్కిన ఈ మూవీ కేవలం తెలుగులోనే కాకుండా పాన్



ఇండియా రేంజ్‌లో విడుదల అవ్వనుంది. తెలుగులో మొదటి సూపర్ హీరో సినిమాగా తెరకెక్కిన 'హనుమాన్'.. 'గుంటూరు కారం'కు పోటీగా థియేటర్లను దక్కించుకునే ప్రయత్నంలో ఉంది. ఇప్పటికే విడుదలయిన ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. అమృతా అయ్యర్, వరలక్ష్మి శరత్‌కుమార్, వినయ్ రాయ్.. ఈ మూవీలో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. జనవరి 12న పోటీలో నలిగిపోకూడదనే ఉద్దేశ్యంతో జనవరి 13న తన సినిమా 'సైంధవ్'ను విడుదల చేయాలని నిర్ణయించుకున్నారు వెంకటేశ్. తన కెరీర్‌లో 75వ చిత్రంగా తెరకెక్కిన 'సైంధవ్'ను 'హిట్' ఫ్రాంచైజ్ ఫేమ్ శైలేష్ కొలను డైరెక్ట్ చేశాడు. ఇప్పటికే విడుదలయిన ఈ మూవీ ట్రైలర్ చూస్తుంటే సినిమాలో సెంటిమెంట్‌తో పాటు వయొలెన్స్, యాక్షన్ కూడా ఉండనుందని అర్థమవుతోంది. ఇక 'సైంధవ్'లో వెంకీ మామకు జోడీగా శ్రద్దా శ్రీనాథ్ నటించగా.. బేబీ సారా



కీలక పాత్రలో కనిపించనుంది. ఆండ్రియా, ఆర్య, నవాజుద్దీన్ సిద్ధికీ.. ఇతర కీలక పాత్రలో కనిపించనున్నారు. వెంకటేశ్‌తో పాటు మరో సీనియర్ హీరో నాగార్జున కూడా ఈసారి సంక్రాంతిలో పోటీ ఇవ్వడానికి సిద్ధమయ్యారు. విజయ్ బిన్నీని దర్శకుడిగా పరిచయం చేస్తూ నాగ్ నటించిన చిత్రమే 'నా సామిరంగ'. ఈ మూవీ జనవరి 14న థియేటర్లలో విడుదలకు సిద్ధమయ్యింది. నాగార్జునతో పాటు అల్లరి నరేశ్, రాజ్ తరుణ్‌లు కూడా ఈ మూవీలో నటిస్తున్నారు. అషికా రంగనాథ్ హీరోయిన్‌గా కనిపించనుంది. కీరవాణి అందించిన మ్యూజిక్.. విలేజ్ ఫీల్ ఇస్తుందని విడుదలయిన పాటలు విన్న ప్రేక్షకులు అనుకుంటున్నారు. ఇక జనవరి 12న రెండు తెలుగు చిత్రాలకు పోటీగా ఒక తమిళ చిత్రం కూడా సందడి చేయడానికి సిద్ధమయ్యింది. అదే శివకార్తికేయన్ హీరోగా నటించిన 'అయాలన్'. ఈ మూవీ ఎంతోకాలంగా పోస్ట్ ప్రొడక్షన్



స్టేజ్‌లోనే ఆగిపోయింది. ౧÷నైల్‌గా రవికుమార్ దర్శకత్వం వహించిన ఈ మూవీ.. జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. రకుల్ ప్రీత్ సింగ్ హీరోయిన్‌గా నటించిన ఈ సినిమా ట్రైలర్ విడుదలయ్యి.. ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసింది. వీటితో పాటు ధనుష్ నటించిన 'కెప్టెన్ మిల్లర్' కూడా జనవరి 12న విడుదల అవ్వాల్సి ఉంది. కానీ తెలుగులో భారీ పోటీ ఉండడం వల్ల కేవలం తమిళనాడులో మాత్రమే విడుదల అవుతున్నట్టు సమాచారం

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**